RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :146 శుక్రవారం , సెప్టెంబర్ 12, 2025, పేజీలు -20 వెల :5/-

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

## కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రికప్రతినిధి: పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా - మిగతా 2లో

# సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట

## ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత



తెలంగాణపత్రికప్రతినిధి:కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కి దిల్లీ కోర్టు లో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్ ను న్యాయస్థానం కొట్టివేసిం ది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980 లో ఓటర్‌గా రిజిస్టర్ చేసు కున్నా రని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో - మిగతా 2లో



## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారలు

### పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్

తెలంగాణ పత్రికప్రతినిధి:ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడి స్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు . బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. 2లో

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

తెలంగాణ పత్రికప్రతినిధి: మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

# మరోసారి భారీ వర్షాలు..

-హైదరాబాద్‌లో కుండపోత వర్షం

-విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

తెలంగాణపత్రికప్రతినిధి: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. - మిగతా 2లో



-మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

-భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

తెలంగాణ పత్రికప్రతినిధి: మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జల మయమయ్యా యి. మరో మారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహిం చాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిదిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతి కి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు , బ్రిడ్జిలు , కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. - మిగతా 2లో

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

- అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి
- ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ



తెలంగాణ పత్రికప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు.అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. → 2లో

## రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు

-గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

-ట్వీట్ చేసిన కెటిఆర్ 2

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

-జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్

-మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు 2

## జూబ్లీహిల్స్ పోటీలో లేను

### దానం నాగేందర్ స్పష్టీకరణ

తెలంగాణ పత్రికప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, -2లో

## మహా గవర్నర్‌గా రాజీనామా



- నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్
- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

2లో

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

### కేసులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్ చేసని సుప్రీం



తెలంగాణపత్రికప్రతినిధి:పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది.ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. - మిగతా 2లో

## ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

తెలంగాణ పత్రికప్రతినిధి: నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం దిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు- గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

## హైదరాబాద్‌లో బయటపడ్డ ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్..

# రూ.1000 కోట్ల దోపిడీ

తెలంగాణపత్రికప్రతినిధి: నగరంలోని మాదాపూర్‌లో తాజాగా భారీ మోసం వెలుగులోకి వచ్చింది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పై లాభాల ఆశ చూపిన ఏవీ టెక్నాలజీస్ అనే సంస్థ ప్రజల నుంచి ఏకంగా రూ.1000 కోట్లు తీసుకున్నట్లు బయటపడింది. ఏవీ టెక్నాలజీస్, ఐఐటీ టెక్నాలజీస్, ఏవీ రియల్టీ పేరుతో నిర్వాహకులు మోసాలకు తెరతీశారు. భారీగా డబ్బు దండుకున్నారు.తమ కంపెనీల ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని ఉచ్చులోకి దింపి అమాయకులను మోసం చేశారు. పెట్టుబడులపై ఆరు శాతం వడ్డీ వస్తుందని నమ్మకంగా చెప్పి నట్టేట ముంచేశారు. రెండు రాష్ట్రాల్లోనూ సుమారు 4,500మంది ఈ సంస్థ బారిన పడి సొమ్ము పోగొట్టుకున్నట్టు తెలుస్తోంది.



## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది

# మంత్రి పొంగులేటి ఫైర్



తెలంగాణపత్రికప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. - మిగతా 2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

-మొదటిపేజీ **తరువాయి:** ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమిక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట

-మొదటిపేజీ **తరువాయి:** ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్దారు వికాస్ త్రిపాఠి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీయ పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీదని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

-మొదటిపేజీ **తరువాయి:** తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్ట్లు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాంతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

# మహా గవర్నర్‌గా రాజీనామా..

-మొదటిపేజీ **తరువాయి:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్కు మహారాష్ట్ర గవర్నర్గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్భవన్లో సత్కారం అందుకున్నారు. గవర్నర్గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరపున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

-మొదటిపేజీ **తరువాయి:** అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్లో పెడితే.. ఆటోమెటిక్గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరపు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# జూబ్లీహిల్స్ పోటీలో లేను

-మొదటిపేజీ **తరువాయి:** ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

-మొదటిపేజీ **తరువాయి:** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

# ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారలు

-మొదటిపేజీ **తరువాయి:** ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

-మొదటిపేజీ **తరువాయి:** పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

# మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

-మొదటిపేజీ **తరువాయి:** వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

# రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు

-మొదటిపేజీ **తరువాయి:** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది

-మొదటిపేజీ తరువాయి:

కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు: బీర్ల ఐలయ్య

గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు, పొట్టేలు బహుకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని మాటిచ్చారు. 2007లో వర్టూర్ గ్రామంలో దళిత వాడల్లో మాజీ సీఎం కేసీఆర్ పల్లెనిద్ర చేశారని గుర్తుచేశారు. అప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పేదలకు కేసీఆర్ చెప్పారని.. కానీ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. పేదలను కేసీఆర్ నట్టేట ముంచారని మండిపడ్డారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉండేవని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పేదలకు న్యాయ సలహా అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**- తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్**

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 11,తెలంగాణ పత్రిక



పేద ప్రజలకు న్యాయ సలహా అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డైరెక్టర్ మాదంశెట్టి సురేందర్ అన్నారు. మాదంశెట్టి సురేందర్ ఇటీవల రిటైర్డ్ కావడంతో ఆవోప ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకే కాకుండా పేద ప్రజలకు న్యాయ సలహాలు అందించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని గతంలో సైతం తెలంగాణ రాష్ట్రంలో బాధితులకు న్యాయం అందించడంలో విజయం సాధించానన్నారు 30 సంవత్సరాల క్రితం ఏపీపీగా ఉద్యోగం సంపాదించుకున్న తాను అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి సాధించానని ఈ ఉన్నతిలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు ప్రస్తుతం తాను రామగుండం పోలీస్ కమిషనరేట్ కు లీగల్ అడ్వైజర్ గా ఉన్నానని ఈ ప్రాంతంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చునన్నారు. ఇదే కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన గుండా రాజన్నను మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన గాదె రామన్నను ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుడు అక్కినపల్లి రవీందర్ ఆర్టీసీ కంట్రోలర్ బొల్లం గంగాధర్లను అవోప ఘనంగా సన్మానించింది ఈ సందర్భంగా లక్షెట్టిపేట అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించడంలో ఆర్యవైశ్య ఉద్యోగులు ముందుంటారన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించడంలో ఆర్యవైశ్య ఉద్యోగులు తమ శక్తి కొలది కష్టపడుతున్నానని అభినందించారు ఈ కార్యక్రమంలో ఆవోపా జిల్లా అధ్యక్షుడు రాజమౌళి లక్షెట్టిపేట యూనిట్ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాచర్ల సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి గుండా ప్రభాకర్ అవపా కార్యవర్గ సభ్యులు రావుల అంజన్న నరేందుల భీమన్న అక్కెనపల్లి రవీందర్ కొత్త సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు







**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళు లు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐది

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనుంజయ నాయుడు ఉద్ఘాటన**

నేరేడుచర్ల: సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక



హైదరాబాదు రాష్ట్రన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీ అది ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఉద్ఘాటించారు గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం గంటవారిగూడెంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా అడ్డుకున్న నాటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆగడాలను ప్రతిఘటించి సిపిఐ పార్టీ నాయకత్వంలోని మద్దూమ్ మొయినుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి రావినారాయణరెడ్డి లాంటి అనేకమంది వీరులు పిలుపునిచ్చిన పోరాటాన్ని అందుకొని ఐదువేల మంది సిపిఐ పార్టీ కార్యకర్తలు నవ యువ కిశోరాలు చేసిన ప్రాణ త్యాగం వల్లనే నేడు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం విలీనం అయిందని ఈనాడు తెలంగాణలోని 33 జిల్లాల ప్రజలు మేము భారతీయులు అని గుండె మీద చేయి వేసుకుని చెప్పడానికి ప్రధాన కారణం సిపిఐ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలోనూ ఆ తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటంలో నందికొండ ప్రాజెక్టు సాధన లోను ఎ లాంటి పాత్ర లేని వారు నేడు పాలకులుగా చలామణి అవుతూ దేశం కోసం ధర్మం కోసం అంటూ నీతిమాలిన వాక్యాలు పలుకుతున్నారని దేశానికి వెన్నుముక లాంటి రైతన్న నడ్డి విరిచేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చి దేశ వ్యాపిత రైతా ఉద్యమానికి వెనకడుగు వేసి దేశ రైతు అన్నదాతకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాసిన వారు దేశభక్తులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు నేడు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వల్లనే ఏర్పడిందని యూరియా సరఫరా చేయని వాళ్లకు దేశాన్ని పాలించే అర్హత ఉందా అని అన్నారు రైతుల పట్ల వ్యవసాయ కార్మికుల పట్ల నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న పాలకుల దురాగతాలలు నేటి యువత అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న చందమళ్ళ నవీన్ సంతోష్ తోట రమేష్ వంగాల శేఖర్ రెడ్డి సోమ గాని ప్రసాద్ రావుల ఉపేందర్ సోమ గాని వెంకటేశ్వర్లు బత్తిని శ్రీనివాస్ సోమ గాని నాగేందర్ పాల్గొన్నారు.

# గూడెం... కార్మికులకు ఆపన్నహస్తం

**-సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి అండగా ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక



కార్మికుల పక్షాన ఎప్పటికప్పుడు నిలబడుతూ, సమస్యలు వచ్చిన ప్రతీసారి అండగా నిలిచే పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన మనసు విప్పారు. ఇటీవల పటాన్చెరు పారిశ్రామికవాడలోని శ్రీ సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో చోటుచేసుకున్న ప్రమాదంలో కార్మికుడు అమర్ సింగ్ (59) కుడిచేయి కోల్పోయిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబం మరియు కార్మికులు న్యాయం కోసం ఎమ్మెల్యే గూడెంను ఆశ్రయించగా, వెంటనే స్పందించిన ఆయన ధ్రువ ఆసుపత్రి యాజమాన్యానికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. తర్వాత పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి, వారికి అంగీకారం తీసుకొని రూ. 25 లక్షల పరిహారం ఇప్పించారు. పటాన్చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గతంలో అగర్వాల్ రబ్బర్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ. 60 లక్షల పరిహారం ఇప్పించినట్లే, ఈ సారి కూడా గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక పక్షపాతిగా మరోసారి నిలబడ్డారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారాన్ని మర్చిపోలేము. మా వంటి కార్మికులకు అండగా నిలుస్తున్న ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు, బొందిలి సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 13, వ తేదీనమేఘ లోక అదాలత్

సంగారెడ్డి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవనీచంద్ర గురువారం మాట్లాడుతూ, ఈ నెల 13న మేఘ లోక అజాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోక అదాలత్లో ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్, సివిల్, మరియు రాజి కుదుర్చుకోగల కేసులను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఊర్లో ఉన్నటువంటి కొట్లాటలను సర్దుకుపోయి లోక అదాలతో సమరస్యంగా పరుచుకుంటే వారికి మేలు అవుతుందని ఆమె తెలిపారు. ఎన్ని రోజుల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి పరిష్కారాలను 13వ తేదీన లోక అదాలతో పరిష్కారం చేసుకోవాలని ఆమె సూచించారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

ఆలేరు, తెలంగాణ పత్రిక ప్రతినిధి:



ఆలేరు మండలం లోని కొల్లూరు గ్రామానికి చెందిన కోటగిరి నర్సమ్మ, కాల్ రాజు ఆగయ్య లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా గురువారం టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగా0 ఉపేందర్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, మండల అధ్యక్షురాలు దీప, గణేష్, బిక్షపతి సురేష్,నరేష్, స్వామి, నర్సయ్య, పెంటయ్య, శ్రావణ్,అన్నయ్య,బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువమోర్చా నూతన అధ్యక్షుడు గణేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



కూకట్పల్లి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన కే.గణేష్ ను నగరంలోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టేందుకు పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో పార్టీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు యువమోర్చా నాయకులు, కార్యకర్తలు మరింత బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువమోర్చా నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్పల్లి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ లో సుమారు 60 లక్షల రూపాయలతో నిర్మించదలచిన వరద నీటి కాలువ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ సర్కార్ పరిపాలనలో కేసీఆర్ నాయకత్వంలో ప్రతినిత్యం ఏదో ఒక చోట అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తూనే ఉండేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో కేటాయించిన నిధులను కూడా పక్కనపెట్టి పనులను పూర్తి చేయడం లేదన్నారు. గత పదేళ్ల కాలంలో 90 శాతం పనులు పూర్తి చేసుకోబట్టి నియోజకవర్గంలో ఇప్పటికే పలు సిసి రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందిందని చెప్పారు. అతి త్వరలోనే పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాతూరి గోపి, కే.పవన్ కుమార్, పలువురు మహిళలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ది హెూప్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేత



వాంకిడి ,సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం డొంగర్ గాం గ్రామానికి చెందిన ఆత్రం దేవ్ బాయ్ అనే బాలింత ఇటీవల మృతి చెందడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు "ది హెూప్ ఫౌండేషన్" ముందుకు వచ్చింది. ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చీదరాల మధుకర్ చీదర్ల నరేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి , గ్రామస్తుల సమక్షంలో ఐదు వేల నగదును ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## “35 లక్షల బాలాపూర్ లడ్డూ దక్కిన లింగాల దశరథ్ కు ఆదర్శ్ రెడ్డి అభినందనలు”

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక



దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన బాలాపూర్ లంబోదరుడి లడ్డూ ఈ ఏడాది రూ.35 లక్షలకు కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ విజయవంతంగా పొందారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లింగాల దశరథ్ ఆదర్శ్ రెడ్డి కి బాలాపూర్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

## “ఇందిరమ్మ ఇండ్ల” పేరుతో ఇసుక దోపిడీ

వాంకిడి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ట్రాక్టర్ యజమానులు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని జిల్లా సిపిఎం కార్యదర్శి సభ్యులు దుర్గం దినకర్ ఆరోపణలు చేశారు. ప్రస్తుతం మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారులకు రోజుకు రెండు ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా పంపిణీ చేయడంతో ఇదే అదును చూసి ట్రాక్టర్ యజమానులు రెచ్చి పోతున్నారని, మండలం లోని గ్రామాలతో పాటు మరియు కూత వేటు దూరం లో ఉన్న పక్క రాష్ట్రం మహారాష్ట్రలో కూడా రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, ఒక్కో ట్రిప్పుకు ఐదు నుంచి పదివేల వరకు అక్రమంగా అర్జిస్తున్నారని, నియంత్రించాల్సిన జిల్లా మైనింగ్ మరియు సంబంధిత మండల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత మండల, జిల్లా అధికారులు స్పందించి ఇసుక అక్రమంగా తరలించ కుండా అడ్డుకట్ట వేయాలని దుర్గం దినకర్ కోరారు.

## డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్

-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,

కల్లూరు సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల కొరతను అధిగమించేందుకు కొత్త ప్రణాళికను కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం చేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు . స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.30 లక్షల సహాయం అందిస్తే, స్వయం సహాయక సంఘాలు రూ.6 లక్షలు జోడించి బస్సు కొనుగోలు చేయొచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, దీంతో మహిళలకు నెలవారీ స్థిర ఆదాయం లభిస్తుందని మహిళలకు ఆర్థికంగా ఎదుగుదలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.మరోవైపు, మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల్లో పెరిగిన రద్దీకి ఇది పరిష్కారమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మసీద్ నిర్మాణ పనులను పరిశీలించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణం, కొమ్మేపల్లి కాలనీలో సత్తుపల్లి సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న మసీద్ నిర్మాణ పనులను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, సుభాని, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కొమ్మే పల్లి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.ం

## జగిత్యాల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

పోస్టర్ ఆవిష్కరణ

గొల్లపల్లి సెప్టెంబర్ 11తెలంగాణ పత్రిక



సెప్టెంబర్ లో 19,, 20,,21, తేదీలలో హైదరాబాద్లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ని ఆవిష్కరించిన గొల్లపల్లి మండల అధ్యక్షులు పొనగంటి రాజారత్నం, ప్రధాన కార్యదర్శి సజ్జనపు జనార్ధన్, క్యాషియర్ బొడిగె గంగాధర్,ఆది రాంప్రసాద్,నిలం శ్రీనివాస్, శ్రీకాంత్,కోదాడ లింగమూర్తి, సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా రాష్ట్ర నాయకులు కస్తూరి రాకేష్ కుమార్ ,వేముల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, దితరులు పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి







-మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన

-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

**అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,**

పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి కి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామన్నారు

**టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ,**

మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని . పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)




గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు డిమాండ్ చేశారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద గురువారం బీ.ఆర్.ఎస్.వీ శాంతియుత నిరసన చేపట్టగా నిరసనకారులు, నిరుద్యోగులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అక్కడకు చేరుకుని పార్టీ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవో నెం 29 రద్దు చేయాలని, జీవో నెం 55 ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలన్నారు. అభ్యర్థులకు న్యాయం జరిగే వరక పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు యశ్వంత్ కుమార్, అఖిల్, కళ్యాణ్ , యమలవలస రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ అక్షయ, రమణ,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దుబార్ పేట్ లో మెడికల్ - హెల్త్ క్యాంపు

-పీహెచ్సి వైద్యాధికారి కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక- బోథ్ఆర్ సి-సెప్టెంబర్11:-





ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని దుబార్ పేట్ లో గురువారం రోజున మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశం ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యంగా ఉండాలని ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది.

వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి (సిఎచ్ఓ) రాథోడ్ కైలాష్,(హెల్త్ అసిస్టెంట్) సుధారాణి పద్మ ఏఎన్ఎం ,వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చక్కర్స్ ,మరియు ఆశ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ముధోల్:11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ ఈనాడు రిపోర్టర్ రామారావు తండ్రి బుధవారం మృతి చెందాడు. దీంతో గురువారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మండలంలోని విట్టోలి గ్రామంలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట ఏఎంసి వైస్ చైర్మన్ ఫరూక్ హైమద్, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ మాజీ జడ్పిటిసిలు సురేందర్ రెడ్డి,జుట్టు అశోక్, రాజన్న, డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్, గన్నోర మాజీ సర్పంచ్ కిష్టయ్య నాయకులు నగేష్ పటేల్, ముత్యం,భోజేందర్ తో తదితరులు ఉన్నారు .

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మన్నూరు గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్

**-23 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో,1 మాక్స్ స్వాధీనం.**
**-10 లీటర్ల కల్లు స్వాధీనం**
**-2 బెల్ట్ షాపులపై దాడులు.**
**-ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ల నిర్వహణ**
**-సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ.**
**-100 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు.**
**-అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్ట వ్యతిరేకం అని సూచన.**
**-గంజాయి సేవించడం, పండించడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరం.**
**-ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచన.**
**-ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 11:-





ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కార్డెన్ అండ్ సెర్చ్ లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామం ఎస్సీ మరియు బీసీ కాలనీల నందు ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది పోలీసులతో ఉదయం 5 గంటల నుండి కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 23 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోలు, ఒక మ్యాక్స్ ను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామంలో గంజాయి పై తనిఖీ, గంజాయి వల్ల కలుగు అనార్థన వల్ల అవగాహన. అదేవిధంగా తనిఖీలలో 2 బెల్టు షాపు నందు 10 లీటర్ల కల్లు లభ్యమైనట్టు తెలిపారు. ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో పాల్గొని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించకూడదని, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, దానివల్ల ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. గ్రామాలలో నాటుసారా గంజాయి గుడుంబా లాంటివి లేకుండా అరికట్టాలని, అలాంటివి నిర్వహిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం

సత్తుపల్లి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)





సత్తుపల్లి పట్టణంలో అటవీ శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ రఘు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులైన అటవీ శాఖ ఉద్యోగులకు అటవీ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అడవి గొప్ప తనం, అటవీ శాఖ అధికారులు బాధ్యత యూత ఉద్యోగం, మొక్కలు పెంపకం, గిరిజనులతో అటవీ శాఖ అధికారులు అనుసరించాలిసిన పద్ధతులు, అటవీ ని దోచుకొనే వారి పై కఠిన చర్యలు గురించి ఈ కార్యక్రమం లో అటవీ అధికారులకు తెలిపారు. అటవీ అమరవీరుల కు మౌనం పాటించిన అనంతరం అటవీ అధికారులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో రైన్ కోట్, టార్చ్ లైట్, వాటర్ బాటిల్ అందజేశారు. ఈ కార్యక్రమం లోకల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ రఘు, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎఫ్ డివో మంజుల, ఎఫ్ ఆర్ ఓ స్నేహలత, ఎఫ్ ఆర్ ఓ ఉమా, డి ఆర్ ఓ పిచ్చేశ్వరరావు, డి ఆర్ ఓ రామ్ సింగ్, డి ఆర్ ఓ శ్రీను, ఎఫ్ ఎస్ ఓ వి నాగరాజు, ఏ ఎస్ ఓ అరుణ్, ఏ ఎస్ ఓ నరసింహ రావు, బీట్ ఆఫీసర్స్, బీట్ క్యాంప్ ఆఫీసర్స్, ప్రైవేట్ వాచ్ మెన్ తో పాటు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగిలి సామెలు, గఫార్, భాస్కర్,, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం గ్రామం ఎస్సీ కాలనీ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు ముందడుగు

తల్లాడ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



అన్నారుగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ గత కొన్నేళ్లుగా చిన్నపాటి వర్షం పడినా నీటమునిగిపోవడం, కాలనీ గృహాలలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్నారుగూడెం గ్రామ భాజపా నాయకుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ని కలసి వినతిపత్రాలు అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో, ఈరోజు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశాలత స్వయంగా అన్నారుగూడెం ఎస్సీ కాలనీని సందర్శించారు. కాలనీవాసులు, గ్రామ పెద్దలు తమ సమస్యలను నేరుగా వివరించారు. ఈ సందర్భంగా డిపిఓ కీలక సూచనలు చేశారు గ్రామంలోని ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సరిహద్దులు గుర్తించాలి కాలువ మొత్తానికి ఇరువైపులా సిమెంట్ లైనింగ్ కోసం అంచనా సిద్ధం చేయాలి కాలువలకు ఇరుప్రక్కలా మురుగునీరు వెళ్ళే డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి కాలనీలో కూడా శాశ్వత డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తల్లాడ మండల ఎంపీడీవో సురేష్ ఎన్ఎస్పిఏఈ ఆయేషా , మండల అధికారులు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రమేష్, గ్రామ ప్రముఖులు ఆపతి వెంకట రామారావు, తుమ్మలపల్లి రమేష్, ఎల్లంకి సుధాకర్, ఇసనపల్లి కృష్ణార్జున్, భవాని, గొడ్ల సాల్మన్,గొడ్ల నరేష్, ఇసనుపల్లి బాబు, ఇసనపల్లి పేతురు ఎస్సీ కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. సుభాష్ ఘనమైన సన్మానం

-ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 11 :-





ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిర్మల్ కు చెందిన ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. సుభాష్ " ఫోనటిక్స్ ఇన్ గుడ్ కమ్యూనికేషన్" అనే అంశంపై విస్తృతమైన ఉపన్యాసం అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ – "భాషా వ్యక్తీకరణలో ఫోనటిక్స్ అనేవి ద్వారం వంటివి. మంచి కమ్యూనికేషన్ సాధనలో ఫోనటిక్స్ ప్రాధాన్యం ఎంతో ఉంది. ఈ అంశంపై ఉపన్యాసకుడు ఇచ్చిన మార్గదర్శనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంగ్ల విభాగ కర్త డి. దయాకర్ . సమన్వయ కర్తగా వ్యవహరించారు. అనంతరం కళాశాల సిబ్బంది ఉపన్యాసకుడు సుభాష్ ని శాలువాతో సన్మానించారు. డాక్టర్ అనిత విజయ కుమార్ డా. మధు, డా. మురళి ,టి. నర్సయ్య, ప్రభాత్ కుమార్, డా. సరితా రాణి, డా. తిరుపతి, సుభాష్, బాలకృష్ణ, , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత పై అన్నదాత ఆవేదన

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి..

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



తల్లాడ మండలంలోని కూర్నవల్లి గ్రామంలో యూరియా కొరతతో రైతులు కష్టాలు పడడం జరుగుతుంది కుర్నవల్లి సొసైటీ పరిధిలో 5800 ఎకరాలు ఉండగా కేవలం 580 బస్తాలు యూరియా వచ్చాయని కోపనులు ఇచ్చారు కానీ రైతులకు సరిపడా యూరియా అందడం లేదని సత్తుపల్లి డివిజన్ సెక్రెటరీ శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులకి అందరికీ యూరియా అందాలని , యూరియా అవసరంఅత్యధికంగా ఉన్నది,వరి పొట్ట కొచ్చి ఉన్నది. అలాగే కౌలు రైతులకు ఓటిపి ద్వారా యూరియా అందించాలని లేనిపక్షంలో కౌలు రైతులు నష్టపోతున్నారు తక్షణమే సరిపడ యూరియా అందించి రైతులను ,కౌలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మాట్లాడారు ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యుడు ఐలూరిరామిరెడ్డి, కట్ట దుర్గారావు, బత్తులకోటేశ్వరరావు, ఎక్కిరాల పుల్లయ్య, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కటారి కృష్ణ , శీలంసత్యనారాయణ రెడ్డి, శీలం కృష్ణారెడ్డి కుర్ణవల్లి ముద్దనూరు రంగాపురం రైతులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి ఆయాలకు చీరల పంపిణీ



ముధోల్,11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని లోకేశ్వరం, బాసర, తానూర్, ముధోల్ మండలాల అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయా లకు ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరోజిని గురువారం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడిల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయాల కు రెండు జతల చీరలను పంపిణీ చేసిందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని 180 సెంటర్ లకు గాను 360 చీరలు వచ్చినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ఆయాలు యూనిఫామ్స్ ధరించి విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నల్ల విజయ్, సూపర్వైజర్లు అనిత, వీణ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండలలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం. ఈ ఆలయంలోని శివలింగం క్రింద నుంచి ఏడాది పొడవునా నిరంత రాయంగా ఒక భూగర్భ ప్రవాహం ఉంటుంది,ఈ నీరు సమీపంలోని చెరువులోకి చేరుతుంది. ఆయన అన్నారు ఈ ఆలయానికి 500 సంవత్సరాల చరిత్ర ఉందని ఈ ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టం గా భావిస్తున్నట్లు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## రైతులకు అందుబాటులో యూరియా

-రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు...

-ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కడ్తాల మండల కేంద్రంలో రైతన్నలు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రస్తుతం అందుబాటులో 20 టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచామని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. గురువారం రైతులకు టోకెన్లను అందజేసి యూరియా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి వారి టోకెన్లు తీసుకెళ్లి యూరియాను తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్ ఏఎంసీ డైరెక్టర్ నరేష్, మండల వ్యవసాయ అధికారినీ కవిత తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, మహా అన్నదానం



కోదాడ: సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక )

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామంలోని సాయి మందిరంలో గురువారం మౌనిక సంతోష్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తుంటామని. అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అన్నదాతలను ఘనంగా దేవాలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, శ్రీనివాసరావు, శరబేశ్వరరావు, రంగారావు, అర్చకులు సాయి శర్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానగర్ కాలనీలో పార్క్ కేటాయింపుకు బీజేపీ నేతల వినతి




పటాన్‌చేరు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ మున్సిపాలిటీ దుర్గానగర్ కాలనీలో పార్క్ కేటాయించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వాసులు, బీజేపీ నాయకులు కలిసి గురువారం మండల రెవెన్యూ అధికారి, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రం అందించారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ఖాళీగా ఉన్న భూములను పార్క్ కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. సుమారు 4,000 మంది వాసులు, వందలాది పిల్లలకు పార్క్ సదుపాయం లేక ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, రాజ్‌కుమార్ నల్లగోని, గోరకడి శ్రీకాంత్, శాంతి దేవి, మెహర్ ప్రసాద్, రాకేష్ సముద్రాల, నాగేంద్ర, రాకేష్ కల్వకుంట్ల, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిరిసిల్ల సిపిఎం డిమాండ్



సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక )

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సిపిఎం సిరిసిల్ల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించింది. బీడీ కార్మికులకు 4వేల రూపాయలు పింఛన్ ఇస్తామన్న హామీని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు ఎనిమిది వందల రూపాయలు వేతనం ఇవ్వాలని, వారికి విధిస్తున్న కోతలను నిలిపేయాలని కోరారు. జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలో జిల్లాలో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ లకు సంబంధించి ఎంపికైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కింద మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మాణం అవుతున్న వాటికి ఇసుక, కంకర, మొరం మొదలైన వాటిని తక్కువ ధరకు అందించేలా చూడాలన్నారు. ఇందులో సిపిఎం నేతలు ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు అరుణ్, కోడం రమణ, విమల, గన్నారం నరసయ్య, పద్మ, శ్రీధర్, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నీటి సమస్య పరిష్కారానికి వినతి పత్రం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11:



కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్-2 సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీలో నెలకొన్న మంజీరా నీటి సరఫరా సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పరిష్కరించాలంటూ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కి వినతి పత్రం అందజేశారు. కాలనీలో తరచుగా మంజీరా పైప్ లైన్ లో లోపాలు తలెత్తడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ప్రజలకు తాగునీరు ఎటువంటి అంతరాయం లేకుండా అందేలా చూడవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ స్పందిస్తూ, “కాలనీవాసులు చేసిన వినతిని స్వీకరించి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాను” అని హామీ ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించి పైప్ లైన్ మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు - కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో టీజీపీఎస్సీ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్11 (తెలంగాణ పత్రిక )



తెలంగాణలో నిరుద్యోగులకు అన్యాయం కలిగించే విధంగా వ్యవహరించిన టి జి పి ఎస్ పి చైర్మన్ రాజీనామా చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద టీజీపీఎస్సీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం సబ్బని హరీష్ మాట్లాడారు. టీజీపీఎస్సీని వెంటనే రద్దు చేయాలని కొత్త కమిషన్ ఏర్పాటు చేసిన తర్వాతే గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ కింద 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఉద్యోగుల భర్తీ చేపట్టాలని కోరారు. సర్వీస్ కమిషన్ను టిపిసిసి కమిషన్ గా మార్చారని ఒక్కో ఉద్యోగానికి కోట్లాది రూపాయలు వసూలు చేసిన నాయకులపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్టు తెలిపారు. పట్టింపులకు పోకుండా హైకోర్టు డివిజన్ బెంచ్ కి అలాగే సుప్రీంకోర్టుకు వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెప్తున్న కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులు నిరుద్యోగులపై తీవ్ర నిర్బంధాన్ని విధిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.

# ప్రజలు టిబి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**- ధూమపానంతో టిబి సోకే అవకాశాలు ఎక్కువ**

**- వ్యాధిగ్రస్తులు పరిశుభ్రత పాటించాలి**

ఆత్మకూర్ సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక):




ప్రజలు టీబీ పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ ధూమపానం అలవాటు ఉన్నవారు పూర్తిగా మానివేయాలని ప్రభుత్వ వైద్యులు సూచించారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో జిల్లా అధికారుల ఆదేశానుసారము పెద్దాపూర్ , అక్కంపేట గ్రామంల లో టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమములో భాగంగా అనుమానిత వ్యాధిగ్రస్తులను పరీక్షించి వైద్య పరీక్షల నిమిత్తము ఎక్సరే తెమడ102 వాహనములో జిఎంహెచ్ హనుమకొండకు 22 మందిని రెఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి స్వాతి, డాక్టర్ కే నర్సింగరావు , అక్కంపేట డాక్టర్ కె పుష్పలీల ,పెద్దాపూర్ సి.హెచ్.ఓ. జునేది , సంపత్ , పి. అనిల్ కుమార్, ఏఎన్ఎంలు,రాజమ్మ, లక్ష్మి ,సరిత, మరియు, ఆశలు సుమలత, సుభద్ర, రజిత, లావణ్య, వసంత, మరియ, మాధవి, యశోద, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

**-ఆదిత్య స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన.**

కోదాడ : సెప్టెంబర్ 11( తెలంగాణ పత్రిక )





ఆదిత్య స్కూల్ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా కోదాడ బాలాజీ నగర్ లో ఉన్న అగ్నిమాపక కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఫైర్ సిబ్బందిని విద్యార్థులు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది అధికారులు మాట్లాడుతూ. వరద సమయంలో కానీ ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బందికి ఎలాంటి సమాచారం ఎలా ఇవ్వాలి అనేది విద్యార్థులకు అవగాహన సూచనలతో వివరించారు. అలాగే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ఫైర్ సిబ్బంది అధికారులు ఎలాంటి సేవలు అందిస్తారో విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ యాజమాన్యం అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారి ధైర్యసహసాల సేవలను అభినందిస్తూ ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు ఘనంగా అగ్నిమాపక సిబ్బందిని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారులు సుబ్బిరామి రెడ్డి, శ్రీనివాస్ రావు, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ,మహేష్, ప్రవీణ్,భాస్కర్, మట్టయ్య, రవి మరియు ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కొండపల్లి హైందవి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు కార్యకర్తలకు అండగా ఉంటాం

**-మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మంగపేట,సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక)



ధనసరి అనసూయ సీతక్క జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు,మండలం లోనివగొడ్డుగూడెం (చీపురుదుబ్బ ) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ప రమేష్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యం తో బాధ పడుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లి ఆమె చిత్ర పఠనికి పూలమాల వేసి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి దశదిన కర్మ లకు ఆర్థిక సాయం చేసి పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో..జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ బుచ్చిరెడ్డి, కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న,సీనియర్ నాయకులు..నవీన్ కుమార్, సీతయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య శిబిరం




వాంకిడి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీపీ మరియు మధుమేహ సమస్యతో బాధపడుతున్న రోగులకు బుధవారం డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . శిబిరానికి వచ్చిన రక్త పోటు మరియు మధుమేహ రోగులకు బిపి మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. రోగాలు అదుపులో ఉంచడానికి రోజువారి ఆహారపు అలవాటు లో మార్పు చేయాలని, తృణ ధాన్యాలతో కూడిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, రోజువారి దినచర్యలో వ్యాయామం భాగం చేసుకోవాలని, సిగరెట్, ఆల్కహాల్ అలవాట్లు ఉంటే మానుకోవాలని, డాక్టర్ వినయ్ కుమార్ రోగులకు కీలక సలహాలు సూచనలు ఇచ్చారు. శిబిరంలో ఏఎన్ఎంలు, దుర్గం రుక్మబాయి , సునంద, ఆశ కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## మోడల్ స్కూల్ లో నూతన కిచన్ షెడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

వెల్గటూర్ సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో నూతన కిచెన్ షెడ్డు మరియు సంకెనపల్లి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ కృపాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ పూధరి రమేష్,మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, ముచ్చర్ల



తిరుపతి,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్,బిసగోని హరీష్ గౌడ్, సప్ప లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల రవి, దుంపటి సత్యం,పాదం శ్రీనివాస్, నాయకులు మన్నె జితేందర్, వేణుక శ్రీనివాస్, అన్నమనేని సత్యనారాయణ రావు,రామిళ్ల



లక్ష్మణ్, మొకనపెల్లి సతీష్,ఆశయ్య,వేముల ప్రవీణ్, గర్వన్దుల శ్రీనివాస్,నర్సయ్య, రాయంచు సతీష్,శ్రీహరి, బుచ్చయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్,పంచాయతీ రాజ్ ఏ.ఈ రాజ్ ,కుమ్మరిపల్లె,సంకనపెల్లి పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తెలుగులో ఔన్నత్యంగా తీర్చిదిద్దాలి







-బిజిల్లా విద్యాధికారి కే. రాము

వెల్గటూర్ సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక)

తెలుగు భాషా ఉపాధ్యాయులు విద్యార్థులను మాతృభాషలో ఔన్నత్వంగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి కే .రాము సూచించారు. వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉన్నతస్థాయి తెలుగు ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష బోధన కేవలం పాఠ్య పుస్తకానికి పరిమితం కాకుండా విభిన్న ప్రక్రియలలో విద్యార్థులకు ఆలోచనా శక్తిని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. వివిధ రకాల పోటీ పరీక్షలు విద్యార్థులు తెలుగును ఆప్షనల్ గా ఎంచుకునే స్థాయికి వారిని తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. తెలుగు మాధ్యమంలో బీటెక్ లాంటి ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మంచి విజయాలు సాధించారని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరూ మాతృభాష ఉద్యమంలో భాగస్వాములు కావాలని భాషా ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డిజిటల్ బోధన తదితర అంశాల గురించి సమాజంలో ప్రచారం కల్పించకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలు నిరాదరణకు గురయ్యే పరిస్థితి ఎదురవుతుందన్నారు. సముదాయ సమావేశంలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విజయవంతంగా అమలుపరచాలని, బోధనాభ్యాసన ప్రక్రియలను పరస్పరం పంచుకుంటూ వ్యవస్థలో ఒక శక్తిగా మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆయన మార్గదర్శనం చేశారు. సముదాయ సమావేశం సమర్థవంతంగా నిర్వహించడం పట్ల మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఆర్పి లను అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారిని శాలువా తో సత్కరించారు. మాతృభాష బోధనలో జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. ఆయన వెంట వెల్గటూర్, గొల్లపల్లి మండల విద్యాధికారులు బోనగిరి ప్రభాకర్, చెరుకు రాజన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, తెలుగు డిఆర్పి డా.కస్తూరి వేణుగోపాల్, సబ్జెక్ట్ ఆర్పి జె చంద్రశేఖర్, సి ఆర్ పి వైద్య వెంకటేష్, వెల్గటూరు, ఎండపల్లి, గొల్లపల్లి మండల లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో బోధించే తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మై భారత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఒక మొక్క అమ్మ పేరున నాటుదాం అనే కార్యక్రమం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11 ధర్మారం

ఈరోజు మై భారత్ పెద్దపల్లి మరియు యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “ఏక్ పేడ్ మా కె నామ్” (ఒక మొక్క అమ్మ పేరున నాటుదాం) కార్యక్రమంలో భాగంగా స్థానిక ధర్మారం మండల్ మోడల్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా మోడల్ స్కూల్ కి వెళ్లే దారిలో ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి



కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని యువకులకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మహేష్ గారు మాట్లాడుతూ మొక్కలు నాటడం మనిషి జీవనానికి



ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ కార్యదర్శి సిద్ధార్థ రాహుల్ అనుదీప్ యూత్ సభ్యులు ఇర్ఫాన్ రాకేష్ నితిన్ యువకులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ సభ కరపత్రం ఆవిష్కరణ

దేవరుప్పుల, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):

మండలంలోని ధరావత్ తండాలో గురువారం సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని ప్రతినిధులు ఆవిష్కరించారు. సేవాలాల్ సేన దేవరుప్పుల మండల కమిటీ అధ్యక్షులు కునుసోత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతు తపస్వి జగద్గురు శ్రీ రామ్ రావు మహారాజ్ ఆశీస్సులతో గత 2015 సెప్టెంబర్ 9న సేవాలాల్ సేన స్థాపించబడిందన్నారు. సేవాలాల్ సేన అనేది ఒక పేరు మాత్రమే కాకుండా గిరిజనులు కోల్పోతున్న సంస్కృతి, సాంప్రదాయాలు, పరిరక్షణతో పాటు,



రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, సమానత్వం, స్వయం పాలన సాధన కోసం ఏర్పడిన ఉద్యమమని ఆయన వివరించారు. ఏప్రభుత్వాలు గిరిజన రిజర్వేషన్లను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, గిరిజన మేధావులు, విద్యావంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన ఆవిర్భావానికి పది సంవత్సరాల సంబరాలు ఈ నెల 14న జనగామ జిల్లా ఎస్ ఎస్ ఎన్ వేడుక మందిరంలో జరుపనున్నట్టు ఆయన వెల్లడించారు. దశాబ్ది జెండా ఆవిష్కరణ సభను ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇట్టి సభకు గిరిజన నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ ధరావత్ ప్రకాష్, సేవాలాల్ సేన డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ గేమనాయక్, రాము నాయక్, రామ్ దన్, స్వామి, లింగు, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

వాంకిడి,సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని మండోకర్ వాడ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్య అధికారి శివ చరణ్ తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల , విద్యార్థుల హాజరు పట్టికను, మధ్యాహ్న భోజన ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో తెలుగు ,ఆంగ్ల పాఠ్య పుస్తకాలను చదివించి మరియు వ్రాయించి, విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు సి అర్ పి దుర్గం సందీప్ ఉన్నారు.



## మేనల్లుడు చేతిలో మేనత్త హత్య

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11



ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం పంచాయితీ పరిధిలో చొక్కాల గ్రామంలో గురువారం ఉదయం దారుణ హత్య జరిగింది స్థానిక సమాచారం ప్రకారం కొండ గొర్ల విజయ్ (35) సన్నాఫ్ సమ్మయ్య, తన మేనత్త కొండ గొర్ల ఎల్లక్క (55) పదునైన ఆయుధంతో దారుణంగా దాడి చేసి హతమార్చాడు. ఇంటి సమీపంలోని సిమెంటు రోడ్డుపై ఎల్లక్కను అడ్డగించి తల మెడ పై నరికి చంపినట్టు పోలీసులు తెలిపారు దురు వ్యసనాలకు బానిసైన విజయ్ డబ్బుల కోసం తరచూ మేనత్త తో పాటు కుటుంబ సభ్యులతో గొడవలు పెట్టుకునే వాడు అని గ్రామస్తులు చెపుతున్నారు మాధవద్రవ్యాలకు బానిసైన విజయ్ గ్రామంలో జులాయిగా తిరుగుతూ తరుసు గొడవలు సృష్టించేవాడు అని స్థానికులు ఆరోపించారు ఈ క్రమంలో గురువారం ఉదయం మేనత్త పై దాడి చేసి దారుణానికి ఒడిగట్టాడు ఈ సమాచారం అందుకున్న గ్రామస్తుల వెంటనే వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్. ఎస్సై కే తిరుపతిరావు. ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చొక్కాల గ్రామంలో పరిసరాల్ల ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది ..

## పోతంగల్ మహారాష్ట్ర ప్రధాన రహదారిపై మురుగు నీటితో ప్రయాణికుల అవస్థలు

తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 11.



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలోని మహారాష్ట్ర వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన విపరీతంగా డ్రైనేజీ నీరు రావడం వలన ప్రజలకు వాహనదారుడు ఇబ్బందిగా మారింది అని నివాసకులు తెలియజేస్తున్నారు .మండల కేంద్రంలో వర్షం కురిస్తే వరద నీటితో పాటు మురుగు నీరు కలిసిపోయి రహదారి అంతయు మురుగు నీటితో నిండిపోతున్నది గృహాల నుంచి వచ్చే వ్యర్థ జాలలు డ్రైనేజీలో మార్గం గుండా వెళ్లకుండా రహదారిపై చేరుతున్నాయి మురుగు నీరు ప్రధాన రహదారిపై నీల్వాగ మారి బురద మాయగా అవుతున్నది స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పోతంగల్ నుండి మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు గుండా వాహన దారులకు ప్రయాణం చేయాలంటే పట్టించుకోని నాధుడు లేక తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి యందు స్థానికులు నడవలేనంత మురుగు నీరు చేరి పాద చారులకు నరకంగా మారిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమస్యని మండల సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే గ్రహించి ప్రజా సమస్యపై స్పందించి డ్రైనేజీ మురుగు నీటిని నియంత్రించి ఇబ్బందులను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బోధన్ పట్టణంలో ఉగ్రవాదుల కలకలం

-నకిలీ పాస్పోర్ట్ ల లో ఉగ్రవాదులకు అడ్డగా మారుతుందా

తెలంగాణ పత్రిక. బోధన్ సెప్టెంబర్ 11.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అనీస్ నగర్ కు చెందిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నుండి ఒక గన్ ఆరు బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు గతంలో నకిలీ పాస్పోర్ట్ ల ఉదాంతం వెలుగు చూసిన బోధన్ ఇప్పుడు ఉగ్రవాదులకు అడ్డగా మారుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతుంది నిందితున్ని పోలీసులు బోధన్ కోర్టులో హాజరుపరిచారు స్థానిక పోలీసులకు వివరణ కోరగా మాకు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అధికార ప్రకటన చేయలేదని తెలియజేశారు.

## కేంద్ర పథకాలు సామాన్యులకు ఉపయోగకరం



ముధోల్,11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కేంద్ర పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని లీడ్ డిస్టిక్ మేనేజర్ రాంగోపాల్, ముధోల్ ఎస్బిఐ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని విట్టోలి గ్రామంలో జన సురక్ష కార్యక్రమంపై అవగాహ న కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి వివరించారు. ప్రతి ఎ స్బిఐ ఖాతాదారులు తప్ప నిసరిగా ఇన్సూరెన్స్ లను చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను స ద్వినియోగంచేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరస్యత సిబ్బంది వినయ్, మల్లేష్, రాజ్ కుమార్ తోపాటు తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## తెలంగాణలో త్వరలో బీసీల కొత్త పార్టీ రాబోతుంది

**-బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ -**

కోదాడ : సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



బీసీలకు కూడా రాజకీయ పార్టీ ఉండాల్సిందే, తెలంగాణలో త్వరలోనే బీసీ రాజకీయ పార్టీ ఉద్భవిస్తుంది అని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగత 79 ఏళ్లుగా బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఇక ఎట్టి పరిస్థితుల్లోనూసహించబోము. బీసీల పై అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యం ఇకపై చెల్లదు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని బీసీల సత్తా ఏంటోచూపిస్తాం. ఆధిపత్య కులాల కింద ఇంకా రాజకీయ బానిసలుగా ఉండడానికి బీసీలు సిద్ధంగా లేరు.బీసీల ఐక్యతను చాటుతూ రాజ్యాధికార సాధన కోసం అడుగులు వేస్తాం. ఇన్నేళ్ల అగ్రవర్ణ అధికార అహంకారాన్ని బద్దలు కొట్టడం ఖాయం.బీసీల చైతన్యమయ్యారు, తమ శక్తి సామర్థ్యాలు ఏమిటో చూపడానికి సంసిద్ధమవుతున్నారు. ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటి నుండి మరో లెక్క తేల్చుకోవడానికిబీసీలు రణ రంగంలో దూకుతున్నాం.దానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే అన్ని అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు సమాధానం చెబుతాయి.అడుక్కునే రోజులు పోయాయి. మాది మేము గుంజుకొనే రోజులు వచ్చాయి. తెలంగాణలో ఇక బీసీల తడాఖా ఏమిటో చూపిస్తాం. వాడెవడువీడెవడు తెలంగాణకి అడ్డు ఎవడు అనే నినాదంతో తెలంగాణ ఎలాసాధించుకున్నామో. వాడెవడు వీడెవడు బీసీల రిజర్వేషన్లకు హక్కులకు అడ్డు ఎవడు అనే నినాదంతో పని చేస్తాం ఇది మా ఆఖరి ఉద్యమం ఇదే మా బీసీల అంతిమ లక్ష్యం అని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## యువత గంజాయికి దూరంగా ఉండాలి

**-వాంకిడి ఎస్సై: దుర్గం మహేందర్**

వాంకిడి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):-



మండలంలో గంజాయి పండించిన, విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను ఎస్సై దుర్గం మహేందర్ హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ... యువకులు గంజాయి సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. ఇప్పటికే మండలంలో గంజాయి పండించే వారిని గుర్తించి అరెస్టు చేసి, కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా వ్యవసాయ భూముల్లో గంజాయి సాగు చేస్తున్నా, విక్రయిస్తున్న పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి





ముధోల్,11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి, ఉత్తమ మార్కులను సాధించాలని శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పోషకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్య, ప్రవర్తన,నడవడిక, ఆచార్యుల కృషి పుషపుల సహకారం మొదలగు విషయాలపై చర్చించారు. పిల్లల చదువుపై పోషకులు అభిప్రాయాన్ని వెల్లడించారు. విద్యార్థులను ప్రణాళికంగా ముందుకు తీసుకెళ్లే నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని ప్రధాన చార్యులు సారథి రాజు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాఠ్యాంశంలోని తదితర విషయాలపై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ ,కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, ఆచార్యులు, పోషకులు పాల్గొన్నారు.ద

## హలో శుభోదయం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



దమ్మపేట మండలం నాచారం సీతారాంపురం గ్రామపంచాయతీలలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ రోజు ఉదయం హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగత గ్రామాభివృద్ధి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగారు ఈ క్రమంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తనని సంప్రదించాలని భరోసా ఇచ్చారు అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు నాచారం గ్రామంలో ఎర్ర గొర్ల రాధాకృష్ణ నాగరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంచినీటి ట్యాంకర్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా దానిని ప్రారంభించి వారి కుటుంబాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు గ్రామ శాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు జల్లిపల్లి కిషోర్ ఎర్రగుర్ల రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మెగావత్ శివరాం కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,11(తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా లో జూన్ నెలలో హెచ్ జి -296 మెగవత్ శివరాం కౌడిపల్లిలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ నుండి రూ. 20,000/- ఆర్థిక సాయం తోటి సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన రూ. 1,03,701/- సహాయం కలిపి మొత్తం రూ. 1,23,701/- విలువైన రెండు చెక్కులను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శివరాం పిల్లల చదువుల గురించి తెలుసుకుని, ఆయన పెద్ద కుమారుడు ట్రిపుల్ ఐటీ, చెన్నైలో చదువు పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీరు కూడా పోలీస్ కుటుంబంలో భాగమే అని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు వచ్చినా తెలియజేయాలని అన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్,ఆర్ఐ శైలందర్,ఆర్ఎసై నరేష్, శ్రవణ్ కుటుంబసభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పై అధికారులు దృష్టి పెట్టాలి







**-పాఠశాలల్లో, వసతి గృహాలల్లో విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండలం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే పేషెంట్ లకు సరిపడా మందులు ఉండేలా వైద్యాధికారులు తగు చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లో పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం లోని వంటగదిని, విద్యార్థుల వసతి గదులను, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన సదుపాయాలపై పరిశీలించారు. విద్యార్థుల యొక్క గదులు పరిశుభ్రంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికునికి గల్ఫ్ కార్మికుల భరోసా

**-గల్ఫ్ వి. వి. రావుపేట్ సంఘం 57.001 ఆర్థిక సాయం**

మల్లాపూర్ సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన కండేల గంగాధర్ అనే గల్ఫ్ కార్మికుని పట్ల కాలం కనికరం చూపలేదు. తన కుటుంబం కోసం చిన్నతనం అందరిని కాల్పోయి మళ్ళీ కుటుంబం కోసం కష్టపడి మంచి కుటుంబాన్ని సంతోషంగా సాగుతున్న సమయం లో విషాదం నెలకొల్పింది. కండెల గంగాధర్ తన భార్య అంజలి అనారోగ్యం బాగా లేనందున ఎంతో ఖర్చు చేసుకొని హాస్పిటల్లో లక్షలు ఖర్చు చేసుకున్న కూడా తన భార్యను కాన్సర్ నుండి రక్షించలేకపోయాడు. తోటి గల్ఫ్ కార్మికునిక గా చిన్నతనం నుండి చూసిన ఎంతోమంది గల్ఫ్ కార్మికులు చలించి పోయారు. వి. వి. రావుపేట్ గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు ఏదో ఉడుతా సహాయంగా ఆర్థిక సాయం చేయడం జరిగింది. అక్షరాల యాభై ఏడు వేల రూపాయలు తోటి గల్ఫ్ కార్మికులకు ఇబ్బంది ఉందని చెప్పగానే వి. వి. రావుపేట్ గల్ఫ్ కార్మిక సంఘ సభ్యులు తన కుటుంబానికి ఆర్థికంగా మనందరం కూడా సహాయం చేద్దామని ముందుకు రావడం.జరిగింది ఒకరికి ఒకరం భరోసానివ్వడం చాలా గొప్ప విషయం అని వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం నాయకులు తెలిపారు.

## బోధన్ ఎక్సైజ్.సి .ఐ. కి డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాలను నిర్మూలనపై ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) వినతి పత్రం అందజేత

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11





బోధన్ డివిజన్ కేంద్రంలో గురువారం నాడు గల ఎక్సైజ్ కార్యాలయం ముందు ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) ఆధ్వర్యంలో ధర్నా చేసి, ఎక్సైజ్ సి ఐ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు )బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మరియు మత్తు పానీయాల ఉత్పత్తిని మరియు విక్రయాలను నిర్మూలించాలని, హైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ మాఫియా ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి డిమాండ్ చేశారు. ఈనెల 6వ తేదీన హైదరాబాద్ నగరంలోని చర్లపల్లి లో మహారాష్ట్ర నుండి వచ్చిన క్రైమ్ పోలీసులు 12 వేల కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ ను పట్టుకొని సీజ్ చేశారని, మన రాష్ట్ర శివారులో తయారుచేసి దాన్ని హైదరాబాదు నగరంలోనే కాకుండా రాష్ట్రంలోని నలుమూలలకు అట్లాగే ఇతర ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తూ విక్రయించడం మూలంగా దాన్ని సేవించేటువంటి యువకులు, విద్యార్థులు దానికి బానిస అవుతున్నారని దాని మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గంజాయికి బానిసలైన యువకులు, విద్యార్థులు వారు చేసే వికృతి చేష్టలకు వారి తల్లిదండ్రులు వారి పరువు ప్రతిష్టల గురించి బాధపడుతూ తిమ్మనకుండా ఉండిపోతున్నారని, ఈ గంజాయి మత్తులో పడి యువత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని ప్రభుత్వము పోలీసులు మరింత నిగాపించి గంజాయి నిర్మూలన కై పాటుపడాలన్నారు. అదేవిధంగా హైదరాబాదులో డ్రగ్స్ మాఫియాకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి మల్లేష్. మహిళా సంఘం జిల్లా నాయకురాలు బీ పాషా బేగం, పట్టణ నాయకురాలు శాంతాబాయి, మరియు కే. లక్ష్మి,నాగమణి,సువర్ణ, లతా, గంగామణి, సుజాత, సునంద మరియు జి.సీతారాం, డి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## “రోడ్డు పనుల్లో లోపాలు మున్సిపల్ అధికారులపై సీపీఐ మండిపాటు”

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11:



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఇంద్రన్న కాలనీ చర్చి గల్లీలో రోడ్డును తవ్వడంతో స్థానిక ప్రజలు గత 15 రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, “గతంలో ఈ రోడ్డుకు రూ. 25 లక్షలు కేటాయించి సగం మాత్రమే వేశారని, ఆ తర్వాత మిగతా పనులు వదిలేశారన్నారు. ప్రస్తుతం అదే రోడ్డుకు మరోసారి రూ. 10 లక్షలు కేటాయించి ప్యాచ్ వర్క్ పేరుతో మోసం చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఇంద్రన్న కాలనీలోని దుర్గమ్మ ఆలయం దగ్గర గతంలో డ్రైనేజ్ లైన్ వేయకుండా రోడ్డు వేసి, బిల్లులు మాత్రం పూర్తిగా క్లియర్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పోనాకంటి దాస్తగిరి, కె. మల్లయ్య, రాము, యాదమ్మ, నర్సింహా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన

**సత్తుపల్లి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)**

జేవిఆర్ డిగ్రీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి సంవత్సరం స్టూడెంట్స్, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్ తో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం నిర్వహించిన ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ మోటివేషన్ క్లాస్ కు అనూహ్య స్పందన లభించింది. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నిర్వహిస్తున్నవిద్యార్థిని, విద్యార్థులకు చదువు, అమ్మ, నాన్న, జీవిత నడవడిక గురించి జరుగుతున్న మోటివేషన్ క్లాస్ లు తెలిసిందే. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కీ. శే. లు మట్టా ఆరోగ్యమ్మ రాజకీయ కష్ట కాల సమయంలో అందించిన ధైర్యం గురించి తన తల్లి ని తలుచుకొని కంట తడబెట్టారు. ఈ మోటివేషన్ క్లాస్ తో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రులు గొప్ప తనం,




చదువు ఎంత గొప్పదో అని నేర్చుకున్నాము అని స్వయంగా విద్యార్థిని లు తెలుపుతూ భవిష్యత్ లో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితి లో ఉంటాము అని పాఠశాల ఉపాధ్యాయులకు, మట్టా దయానంద్ లకు తెలిపారు. ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో చదువుకున్న ప్రతి బిడ్డ భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలలో ఉండాలి అని మేము గెలిచిన నాటి నుండి విద్యకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాము అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పాఠశాల, కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర చరిత్ర లో ఎక్కడ లేని విదంగా గా చిన్నారుల భవిష్యత్ గురించి అలోచించి ఇన్ స్పైర్ అండ్ ఇగ్ నైట్ వారి టీమ్ తో కలిసి ఓ మంచి గొప్ప




మోటివేషన్ క్లాస్ లు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు, మేధావులు, ప్రజల నుండి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు ప్రశంసల వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్, సత్తుపల్లి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ అండ్ టీమ్ పాల్గొన్నారు.

# నాణ్యత తో కూడిన ప్రామాణిక విద్య అందించాలి

**-అధ్యాపకుడిగా జగిత్యాల కలెక్టర్**

**మల్లాపూర్ సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల (మినీ గురుకుల)పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తనిఖీ చేశారు పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,



భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది కలెక్టర్ వెంట మెట్టుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 13వ తేదీన మెగా జాబ్ మేళా

**సిద్ధిపేట, సెప్టెంబరు 11(తెలంగాణ పత్రిక):**

ఈ నెల 13వ తేదీన సిద్ధిపేట విపంచి కళా నిలయంలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చొరవతో నిర్వహించే మెగా జాబ్ మేళాను సిద్ధిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీ ఆర్ ఎస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయి రాం, ఆంజనేయులు కోరారు. జాబ్ మేళా కరపత్రాన్ని నిర్వాహకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లభించక ఖాళీగా ఉంటున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈనెల 13వ తేదీన సిద్ధిపేటలో నిర్వహించే మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై తమ కలను సాకారం చేసుకోవాలని చెప్పారు. నిరుద్యోగ యువత కోసం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కృషితో ఇక్కడ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు



తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని, తమ చదువుకు సార్థకత చేకూర్చుకోవాలని తద్వారా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ చదివిన యువతి యువకులకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ జాబ్ మేళాలో 20 కంపెనీలకు చెందిన 40 మంది హెచ్ ఆర్ లు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు కరపత్రం లోని క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు టెక్ మహేంద్ర, టీసీఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు, ఐటీఐ వాళ్లకు ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జాబ్ మేళా కు వచ్చే యువత నాలుగు సెట్ల బయోడేటా తీసుకురావాలని తెలిపారు.. సిద్ధిపేటలోని బై పాస్ రోడ్డులో ఉన్న విపంచి కళానిలయంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహేంద్ర,ఇన్ఫోసిస్, టీసీఎస్, జీఎంఆర్, ఎంఆర్ఎఫ్, వెల్నన్, ఎస్ఐఆర్ఈపీ, ఫస్ట్ సోర్స్, హెచ్ వన్, టెలి పర్ఫార్మెన్స్, బిగ్ బాస్కెట్, జెప్టో, డిమార్ట్, డెలివరీ, పేటీఎం, ఎక్స్లరేట్ గ్లోబల్ సొల్యూషన్స్ తదితర కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని చెప్పారు. బి.టెక్ లో ఈసీఈ, ఈ ఈ ఈ ఉత్తీర్ణులైన వారు, సాధారణ డిగ్రీ ఉత్తీర్ణులు, ఎంబీఏ, ఎంసీఏ, ఎం.ఫార్మసి, ఎం.టెక్, ఐటీఐలో ఎలక్ట్రికల్, ఫిట్టర్, ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి పూర్తి చేసిన వారికి వారి అర్హతల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ అవకాశాన్ని సిద్దిపేట నియోజక వర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,నగరి.ప్రీతం ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన

**-రేవంత్ యువసేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు.**
**వానపాకుల రాంబాబు**

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం పట్టణంలో. హరిత హెూటల్ నందు. దళిత కాంగ్రెస్ ప్రజా అవగాహన సదస్సు కు. ముఖ్య అతిథిగా. విచ్చేసిన తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్. నగరి ప్రీతం. కలిసి వినతి పత్రం అందజేసి. మాట్లాడుతూ. ప్రజా అవగాహన సదస్సు జరుగుతుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేవంత్ యువసేన కన్వీనర్ వానపాకుల.రాంబాబు అల్లూరి.సాంబశివరావు రాజశేఖర్ ఎనగంటి అర్జున్ రావు కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ఎస్సీ ఎస్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత



గౌరవం ఇవ్వాలని ఈ ఒక్క సమస్యను సీఎం రేవంత్ రెడ్డి, దృష్టికి తమరి ద్వారా తీసుకుపోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది గతంలో ఇతర పార్టీలలో ఉన్నటువంటి వ్యక్తులను మరల చేర్చుకొని కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించకుండా వారు పెత్తనం చేస్తూ నాయకత్వం చేస్తూ నిజమైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా కాంగ్రెస్ పార్టీని అభాష్పాలు చేస్తున్న వారి గురించి సవివరంగా వారికి వివరించడం జరిగినది కావున తప్పకుండా ముఖ్యమంత్రి, దృష్టికి తీసుకుపోయి నా వంతుగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు న్యాయం చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది ఈ ఒక్క కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం.వీరయ్య,స్పందించి మా వంతుగా సీనియర్ నాయకులను కాంగ్రెస్ పార్టీ వదులుకోదు కచ్చితంగా కష్టపడ్డ కార్యకర్తలకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సముచిత స్థానం గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

## మానవత్వం చాటుకున్న గౌతమ బుద్ధ సేవ సమితి యువత



**తెలంగాణ పత్రిక దమ్మపేటసెప్టెంబర్ 11**

దమ్మపేట మండలం మల్కారం గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు వృద్ధులు తోట పోతమ్మ,తోట కాంతమ్మ అనే ఇద్దరికీ తినడానికి కూడా గడవక ఇబ్బంది పడుతున్న వారికి గౌత మ బుద్ధ సేవా సమితి వారు ఒక నెలరోజులకి సరిపడ నిత్యావసర సరుకులు బియ్యం టిక్కిని దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి చేతులమీదుగా పంచడం జరిగింది.మరియు అదే గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా అంకిత మల్లికార్జునరావు అనే నిరుపేదకి కూడా బియ్యం నిత్యావసర సరుకులు,పండ్లు,ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి చేతులమీదుగా పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌతం బుద్ధ సేవా సమితి యువత షేక్ అజీమ్,పాలడుగుల అబ్బులు, షేక్ జాన్ పాషా, రొయ్యల కుమార్, ఇడ్లీ రాజు, నల్లపు సుహాసిని,సహస్ర మోటార్స్ రెడ్డి ,సోమిరెడ్డి, బ్యాటరీ షాప్ జాని.జె సి బి సోము మండలపల్లి పలువురు పాల్గొన్నారు.పిలువగానే కార్యక్రమానికి హాజరైన దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి కి గౌత మ బుద్ధ సేవా సమితి తరుపున ప్రత్యేక ధాన్యవాదాలు తెలుపుతున్నాము.ఇట్టి విషయాన్ని గౌత మ బుద్ధ సేవా సమితి వారి దృష్టికి తెచ్చిన నల్లపు సుహాసిని కి గౌత మ బుద్ధ సేవా సమితి తరుపునా ధాన్యవాదాలు తెలియచేసుకుంటున్నాము.

## ఇరవై నాలుగు గంటల్లో నాలుగు నార్మల్ డెలివరీలు

**-ఏజెన్సీ ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై విశ్వాసం పెంచిన కోమట్లగూడెం పీహెచ్సీ**

**-కష్టాల్లోనూ కర్తవ్యమే ధర్మమని నిరూపించిన డాక్టర్ సాయినాథ్, వైద్య సిబ్బంది కి మండల ప్రజల అభినందనలు**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం 24 గంటల్లో, 4 సాధారణ డెలివరీలు విజయవంతంగా చేశారు. దానితో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎంతో భరోసా డాక్టర్లు కలిగించారు. డాక్టర్ సాయి నాథ్ నేతృత్వంలోని వైద్య బృందం, స్టాఫ్ నర్సు రాజమణి, ఏ ఎన్ ఏం స్వరూప, వెంకటలక్ష్మి, మళ్ళీశ్వరి, ఆశలు రజిత, శ్రీదేవి, కంటినజెంట్ వర్కర్ సమ్మయ్య కష్టతర పరిస్థితుల్లో నూ పేద ప్రజలకు నమ్మకమైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ వైద్యంపై విశ్వాసాన్ని కలిగించారు. మండల ప్రజలు, ఉన్నతాధికారులు డాక్టర్ సాయినాథ్ సేవలను అభినందిస్తూ.. ఏజాన్సీ ప్రాంతంలో కూడా నాణ్యమైన, నమ్మకమైన వైద్యం అందుబాటులో ఉందని నిరూపించారు. ప్రైవేట్ వైద్యం వైపు ప్రజలు మళ్ళకుండా ప్రభుత్వ వైద్యాన్ని ఆశ్రయించేలా మార్పు తెచ్చారంటూ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ వైద్యం అందని ద్రాక్షగా మారిన వేళ కోమట్లగూడెం పీహెచ్సీ పేదలకు అన్నం పెట్టినవాడిని అన్నదాత అంటారు. ప్రాణం కాపాడినవాడిని దేవుడు అంటారు. అన్నట్టుగా డాక్టర్ సాయినాథ్ ఇప్పుడు ఏజెన్సీ ప్రజలకు నమ్మకమైన వైద్య దేవుడిగా మారిపోయారు.

## గూడూరు మండలంలో యూరియా పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గురువారం గూడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న యూరియా పంపిణీని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా గోడౌన్ లోని యూరియా నిల్వలను, వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి రైతులకు కలగవద్దని అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నిమ్మతోట నాగ భావాని, వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11,

చందానగర్ సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన రెవెన్యూ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్స్ బిల్ కలెక్టర్లతో ప్రాపర్టీ టాక్స్ విషయాలపై ఈరోజు అనగా తేదీ 11-09- 2005న 3:00 pm కు మీటింగ్ నిర్వహించడం జరిగింది , చందానగర్ సర్కిల్ పరిధిలోని ఉన్న అన్ని షాపులకు ట్రెడ్ లైసెన్స్ ఇచ్చి సకాలం లో చెలించేల చూడాలని సూచించారు, అలాగే ప్రాపర్టీ టాక్స్ సకాలంలో చెల్లించని యెడల వారికి నోటీస్ లు అందెల చూడాలని సూచించారు.

## శ్రీసార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఎన్నిక

-అధ్యక్షునిగా ఎస్. సాయిబాబా గౌడ్ నియామకం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11.

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ సార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.శ్రీవిటలేశ్వర ఆలయంలో గ్రామస్థులు ఈనెల 22 వ తేదీ నుంచి ప్రారంభమం కానున్న దుర్గామాత నవరాత్రులలో నిర్వహించే కార్యక్రమాలను సంబంధించి సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా..ఎస్.సాయి బాబాగౌడ్.ఉపాధ్యక్షులుగా గోక శంకర్,నిరాడి భూమయ్య,మేత్రి భూమయ్య,ప్రధాన కార్యదర్శి. మహేష్ రెడ్డి,కోశాధికారి. సుధాకర్,వైస్ క్యాషియర్.శ్రీకాంత్,సహాయ కార్యదర్శి. సాయి గణేష్,వడ్ల విఠల్,లను ఎన్నుకున్నారు.

## శిశు మందిర్ పూర్వ విద్యార్థి పీజీసెట్ లో ప్రతిభ

-విద్యార్థిని సన్మానించిన పాఠశాల యజమాన్యం

ముధోల్,11సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థి బర్మోల్ల వెంకటేష్ పీజీసెట్ ఎమ్మెస్సీ ఫిజిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్ సాధించాడు. దీంతో గురువారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధాన చార్యులు సారథి రాజు, ఆచార్యులు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన చార్యులు మాట్లాడుతూ.. మా పాఠశాల నుండి పీజీ సెట్ లో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు.ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలి

-ఎఫ్డిఓ రామ్మోహన్



జన్నారం బోజనపు సురేందర్ సెప్టెంబర11(తెలంగాణ పత్రిక)



అడవులు, వన్య ప్రాణుల సంరక్షణలో అటవీ అమరుల త్యాగాలను అందరూ గుర్తు చేసుకోవాలని జన్నారం మండల అటవీశాఖ ఎఫ్డిఓ రామ్మోహన్ సూచించారు. జాతీయ అటవీ అమరుల దినోత్సవం సందర్భంగా గురువారం మధ్యాహ్నం జన్నారం ఎఫ్డిఓ కార్యాలయం ఆవరణలో అటవీ అధికారులు, సిబ్బందితో కలిసి అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంరక్షణకు అటవీ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. అడవులు ఉంటేనే మనుషులకు మనుగడ ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అడవులను సంరక్షిస్తూ ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులను సిబ్బందిని అందరూ, గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎఫ్ఆర్ఓ సుష్మారావు, అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక



రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేదీ, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

-మోడీ కానుకగా బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా అందజేత

-ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11





మోడీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 111 సైకిల్ పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదటి ఆస్తి కింద ఈ సైకిల్ నిలుస్తున్నాయని భావన ఆనందం కలిగిస్తుంది అదేవిధంగా విద్యా వైద్యం విషయంలో ప్రతి ఒక్క పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వాటి అభివృద్ధికి మరింత కృషి చేయాలన్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటలే స్ఫూర్తిగా తీసుకొని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉచితంగా సైకిలు పంపిణీ చేస్తున్నారు అదేవిధంగా మరి కొద్ది రోజుల్లో ఫస్ట్ క్లాస్ నుండి సిక్స్త్ క్లాస్ వరకు విద్యార్థిని విద్యార్థులకు ఒక స్కూల్ బ్యాగు తోపాటు స్కూల్ నోట్ బుక్స్ ఒక వాటర్ బాటిల్ ఒక కంపాస్ బాక్స్ పంపిణీ చేస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మమత దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేష్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు విగ్నేష్ మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, పత్తి స్వామి, గంట అశోక్, లక్ష్మీపురం రాజుగౌడ్, కిషన్ రావు,డాక్టర్ సత్యనారాయణ రాజిరెడ్డి నాగరాజు వాజిద్ హుస్సేన్, దోమకొండ కృష్ణ కాంత్,నర్సింలు, శ్రీనివాస్, ఎల్లెందర్,రాజు, స్వామి, సత్యం, భాస్కర్ నాయక్, దేవేందర్ నాయక్,శ్రావణ్, రాకేష్, రాజు తోపాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



విద్యార్థుల ఆవిష్కరణ శక్తి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్తు నిర్మితమవుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోగల ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు ఆదర్శప్రాములని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తొడ్పడతయాని అన్నారు. ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ చల్ల నరసింహా రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య, బీ స్మాట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మీనందర్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మారెడ్డి, స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్స్ వాసుదేవ్ రావు, కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సెంట్ జెవియర్ రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్, బీ- స్మాట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్, జనరల్ సెక్రటరీ వెంకట్, ట్రేజరర్ హిమబిందు, అడ్వైసర్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు, జాయింట్ సెక్రటరీ జేసుదాస్, ఆర్గనైసింగ్ సెక్రటరీ అఖీల్, తదితర స్కూల్ కరస్పాండెంట్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ బారిన పడవద్దు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు- ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి

-అనుమానాస్పదంగా యువకులు ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో గుండె బాబు, ఎమ్మార్వో సురేష్ కుమార్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( సెప్టెంబర్11)



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో సురేష్ కుమార్ ఎంపీడీవో గుండె బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని దానివల్ల యువత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా వారి కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా, కుంటుపడుతున్నాయని అన్నారు. కుటుంబ సభ్యులు సమాజంలో తలెత్తుకొని తిరగలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు . డ్రగ్స్ అలవాటుపడ్డ యువత సమాజంలో దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, చేయడానికి వెనకాడరని వారి బంగారు భవిష్యత్తు చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా యువత మేల్కొని డ్రగ్స్ బారిన పడకుండా మత్తు ఇంజక్షన్లకు బానిస కాకుండా ఉండాలని ఎవరైనా డ్రగ్స్ సేవించడం కానీ మత్తు ఇంజక్షన్లు మెడికల్ షాపులో కొనుగోలు చేయడం కానీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రిజిస్టర్ మెడికల్ ప్రిస్క్రిప్షన్ ఉంటే తప్ప మెడికల్ షాప్ వారు ఆ వ్యక్తికి మందులు ఇవ్వాలి తప్ప ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేని వారికి మందులు ఇస్తే వారి మెడికల్ లైసెన్స్ సీజ్ చేయించి మెడికల్ షాప్ ను ముయిస్తామని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ క్రైమ్ ఎక్కువైనందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ మెసేజెస్ తెలియని నెంబర్లనుండి ఫోన్ కాల్స్ వస్తే స్పందించకూడదని వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు, ఎస్సై మధు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సంగారెడ్డి జిల్లా జిల్లాలోని హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాల భద్రత పై తనిఖీలు

-సురక్షితమైన గదుల్లోకి విద్యార్థులను మార్చాలి జిల్లా కలెక్టర్

సంగారెడ్డి(తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి...

11సంగారెడ్డి జిల్లా కలెక్టర్, పి ప్రావిణ్య పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ , టి ఎస్ ఇ డబ్ల్యు ఐ డి సి అధికారులను ఆదేశించిన కలెక్టర్ శిథిల భవనాలను వెంటనే తొలగించాలని ఆదేశం సురక్షితమైన గదుల్లోకి విద్యార్థులను మార్చాలి. నూతన భవనాల నిర్మాణానికి ప్రతి పనులు సిద్ధం చేయాలి. తరగతి గదులు హాస్టల్ కదులు స్థితిగతులపై వెంటనే నివేదిక సమర్పించాలని ఆదేశం జిల్లాలోని హాస్టల్ గదులు పాఠశాల గదులు స్థితిగతులపై తనిఖీలు నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయా విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం , విద్యాశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం టీ.ఎస్ . ఇ.డబ్ల్యు.ఐ.డీ.సీ అధికారుల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాల భవనాలు, ప్రభుత్వ పాఠశాలల తరగతి గదులు తనిఖీ చేసి వాటి నిర్మాణం, భద్రతా పరిస్థితులను అంచనా వేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల తదుపరి వెంటనే పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని అధికారులకు



ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న తరగతి గదులను హాస్టల్ గదులను వినియోగానికి అనకమైనవిగా గుర్తించిన గదులను తక్షణమే ఖాళీ చేయించి విద్యార్థులను సురక్షిత గదులకు మార్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. గదుల స్థితిగతులపై వెంటనే నివేదిక ఇవ్వాలి: అన్ని ప్రభుత్వ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల తరగతిగదును హాస్టల్ గదుల స్థితిగతులపై తనిఖీలు నిర్వహించిన అధికారులు వెంటనే నివేదిక సన్మానించాలని సురక్షితంగా ఉన్న గదుల సంఖ్య ప్రమాదకరంగా ఉన్న గదుల సంఖ్య వివరాలను అందజేయాలని తక్షణ మరమ్మత్తులు చేపట్టాల్సిన భవనాల వివరాలను సైతం అందజేయాలని భవనాల మరమ్మత్తుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు ప్రమాదకరంగా గుర్తించిన తరగతి గదులు డార్మెంటరీలు వంటగదులు టాయిలెట్ బ్లాకులు మరమ్మత్తులు కూల్చివేతకు అంచనాల రూపొందించాలని అధికారులకు సూచించారు. నూతన గదుల నిర్మాణానికి నూతన డార్మెంటరీల నిర్మాణానికి టాయిలెట్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదన శుద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం టీఎస్ డబ్ల్యు ఐ డి సి అధికారులకు కలెక్టర్ సూచించారు కూల్చివేతకు ప్రతిపాదించిన గదులకు ఇంజనీరింగ్ విభాగాల నుండి ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి అంచనాలను కూడా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. భవనాలు పూర్తిగా సురక్షితంగా లేకుంటే తాత్కాలికంగా మధ్య భవనాలను సైతం తీసుకోవడానికి అవసరమైన ప్రతిపాద సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలు సురక్షితం కాదని తేలితే వెంటనే మరో సురక్షిత ప్రాంతానికి మార్చాలని అధికారులకు ఆదేశించారు. అన్ని వివరాలతో కూడిన అప్డేటెడ్ నివేదికను అందజేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల యూత్ కాంగ్రెస్ కార్యవర్గ విస్తరణపై రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ ఆగ్రహం

దేవరుప్పుల, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పుల యూత్ కాంగ్రెస్ మండల కార్యవర్గ విస్తరణ పై రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుమతి లేకుండా ఎలా వేశారని మండల అధ్యక్షుడిని నిలదీశారు.యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో వెల్లడించిన అభ్యర్థులను తీసే హక్కు లేదని ఆయన వివరణ ఇచ్చారు. దేవరుప్పుల మండలంలో ఇటీవల ప్రకటించిన మండల యూత్ కాంగ్రెస్ పదవులు చెల్లవని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులను కాదని ఇతరులకు పదవులు ఇవ్వడం పట్ల మండల నాయకులు రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయగా జక్కిడి శివచరణ్ జనగామ జిల్లా అధ్యక్షుడు బోనాసి కాంతి పై మండిపడ్డారు. కార్యవర్గ విస్తరణకు అనుమతులు లేకున్నా దేవరుప్పుల మండలంలో ఏ విధంగా కార్యవర్గాన్ని ప్రకటించారని నిలదీశారు. నియామకాలు చెల్లవని పత్రికా ప్రకటన



జారీ చేయమని ఆదేశించడం జరిగిందని ఆయన వెల్లడించారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకుల పదవులను తీసేయడానికి ఎవరికీ హక్కులు లేవని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల అనుమతులు లేకుండా మరొకసారి ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తీవ్ర చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్నను శివ చరణ్, క్రాంతి కుమార్ హెచ్చరించారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టుల దే

-మతోన్మాదులకు ఏ సంబంధం లేదు

-మట్టిపల్లి సైదులు

మోతె సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

భూమికోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పై పోరాటాలు సాగించాలని , మతోన్మాదం , కార్పొరేట్ సంస్థల కలిసి ప్రజల పై చేస్తున్న దాడులను ఎదుర్కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఇండ్ల మాల్సూర్ స్మారక స్తూపం వద్ద పూలమాల వేసి ఘనంగా నివ్వాలి అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు దొరలకు , భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బిజెపి ముస్లింలకు , హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తున్నదని అన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య , షేక్ బందగి , ఠాన్ నాయక్ , షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అశువులు బాశారని అన్నారు. నాడు పోరాటం చేసిన వారంతా కుల, మతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు , దోపిడీకి , నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సబ్బండ జాతులను , కులాల ను



కలుపుకొని కమ్యూనిస్టులు గా పోరాటం చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి , భీం రెడ్డి నరసింహ రెడ్డి , బద్దం ఎల్లారెడ్డి ల తో పాటు మగ్దూం మొహియుద్దీన్ ఉన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. అలాంటప్పుడు హిందూ, ముస్లింల మధ్య పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో సోయబుల్లాఖాన్ , షేక్ బందగి , మగ్దూం మోహినుద్దీన్ , జవ్వాద్ రజ్వీ , ఆలం ఖుందుమీరి, షౌకత్ ఉస్మాని తదితర ముస్లిం నాయకులు నిజాం పైన పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రజలను పట్టిపీడించింది , వెట్టిచాకిరి చేయించుకున్న వారిలో విసునూరు రాంచంద్రారెడ్డి , జన్నారం ప్రతాప రెడ్డి లాంటి హిందువులైన జమీందారులు , జాగిర్దారులు , దొరలు , దేశ్ ముఖ్ లు , భూస్వాములు , పటేల్ , పట్వారిలే మెజారిటీగా ఉన్నారని , వీరి ఆగడాలకు వ్యతిరేకంగానే ప్రజలంతా కుల , మతాలకతీతంగా ఐక్యంగా సాగించిన పోరాటాన్ని మతం పేరుతో ఎలా వక్రీకరిస్తారని ఆయన విమర్శించారు. బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులుమితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కించపరచడ మేనని అన్నారు. అమరులను గుర్తు చేసుకోవడం అంటే , మతోన్మాదుల ఆగడాలకు , కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అమరులు చూపిన బాటలో పయనించడమేనని , నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ జెండాను సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి , మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను , చర్లపల్లి మల్లయ్య , దోసపాటి శ్రీను , కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య , నాయకులు మేకల ఉపేందర్ , ఎడమ పద్మ , అండెం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దృఢ సంకల్పం తో ఉండాలి

-విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి

-ఈఎంఆర్ఎస్. సొసైటీ ముఖ్య కార్యదర్శి సీత లక్ష్మి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 11.
(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లోని పోగుళ్లపల్లి లోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో, రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ ను జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం క్రీడాజ్యోతి ప్రజ్వలను వెలిగించి ప్రారంభించినా గురుకులాల సెక్రెటరీ సీతాలక్ష్మి ఐఏఎస్. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 23 ఈఎంఆర్ఎస్ ల నుండి 1125 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడాకారులు 22 రకాల క్రీడలు ఆడనున్నారు. ఈ క్రీడలు 11, 12, 13 వరకు



కొనసాగనున్నాయి. ఈ ఎం ఆర్ ఎస్. రాష్ట్ర స్థాయి క్రీడల పోటీల కార్యక్రమంలో ఈ ఎం ఆర్ ఎస్. సొసైటీ ముఖ్య కార్యదర్శి సీతలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య తో పాటుగా క్రీడలు ముఖ్యమని అన్నారు. విద్యార్థుల్లో వున్నా కళ ను గుర్తించి సరైన మార్గం లో ఉంచేలా గిరిజన శాఖ కృషి చేస్తున్నది. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే వుంది. సమాజం పట్ల




గౌరవం తో ఉండి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మూడు రోజులు జరిగే క్రీడల్లో అంకిత భావం తో విద్యార్థులు ఆడుకోవాలని కోరారు. గెలుపు ఓటములు సహజమని శ్రద్ధ మాత్రం మీరు ఆడే క్రిడపై దృష్టి పెట్టాలని అన్నారు.

# హైదరాబాదులో TYJF యూనియన్ సమావేశం

-తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో మెదక్ జిల్లాకు స్థానం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు్ప

-టీ వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా అల్మెపేట సత్యనారాయణ్ణ



కౌడిపల్లి సెప్టెంబర్11,(తెలంగాణ దినపత్రిక)

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన అల్మాయిపేట సత్యనారాయణ, అనే సీనియర్ జర్నలిస్టుకు రాష్ట్ర టీ వై జె ఎఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, టీ వై జె ఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... తనపై నమ్మకాన్ని ఉంచి పదవి ఇచ్చినందున రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావుకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను స్థానిక,జిల్లా సభ్యుల తో కలిసి కట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, తో పాటు అన్ని జిల్లాల టీ వై జె ఎఫ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం

బిక్కనూర్, సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం సబ్జెక్టు పైన బిక్నూర్ బీబీపేట్ దోమకొండ మండలాలకు సంబంధించి కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద మల్లారెడ్డి బాలుర నందు నిర్వహించడం జరిగింది ఇట్టి



కార్యక్రమాల్లో మూడు మండలాలలో పనిచేస్తున్నటువంటి ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది వీరు విద్యాభివృద్ధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా జరుగుతున్నటువంటి మెలకవలు నేర్చుకోవడానికి గాను నేడు రావడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన మేడం గారు పలు సూచనలు ఇవ్వడం జరిగింది విద్యార్థులకు తరగతి గదిలో విద్యాబోధనతో పాటు సమాజంలోని జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాభివృద్ధిని మెరుగుపరిచే విధానాన్ని తెలియపరచడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ అనిల్ కుమార్ గారు పలు సూచనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిఆర్ పి ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్క విద్యార్థి ఒక గోల్ ను ఎంచుకొని పట్టుదలతో చదవాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ -



కోదాడ: సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక)

ప్రతీ ఒక్క విద్యార్థి పట్టుదలతో, క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విద్యార్థులకు సూచించారు.గురువారం కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతిలో జరుగుతున్న మాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పరీక్షలలో వ్రాయడం బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. భవిష్యత్తులో ఏమీ అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకుని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయురాలు శైలజ,ఆర్ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం

మోతె సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక గురువారం

మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామం లో శ్రీ వెంకటేశ్వర విద్యాలయం పాఠశాల ఆవరణలో సురక్ష స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపుకు సుమారు 260 మంది హాజరు కాగా వివిధ రకాల శస్త్ర చికిత్సల నిమిత్తం సుమారు 65 మందిని



సిఫారస్ చేయడం జరిగింది. అనంతరం ఎన్జీవో జనరల్ మేనేజర్ గడ్డం సాంబశివరావు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాన్ని అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. సురక్ష డైరెక్టర్ శ్యామ్యూల్ కామినేని హాస్పిటల్ మేనేజర్ మురళీకృష్ణను ఆయన బృందాన్ని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జానీ మియా , ప్రిన్సిపల్ సఫియా , డైరెక్టర్ అబ్దుల్ అజాద్ , సయ్యద్ మియా , సైదులు ,రాములు , నరసయ్య ,పుల్లయ్య , రమేష్ తదితరులుపాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో రాంపూర్ విద్యార్థుల ఘనత



మంచిర్యాల, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:

సెప్టెంబర్ ,8,9,10 తేదీలలో ఆదిలాబాద్ లో శ్రీ సరస్వతి విద్యాపీఠం, తెలంగాణ నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం చొక్కారాంనగర్, రాంపూర్ విద్యార్థులు మంచిర్యాల విభాగ్ తరుపున పాల్గొని రాష్ట్ర స్థాయిలో తృతీయ ఓవరల్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు. వ్యక్తిగతంగా కిషోర 17 విభాగంలో ఎన్. రాజుకుమార్ 10 వ తరగతి, జావెలిన్ త్రో, హమ్మర్ త్రో లో మొదటి స్థానం సాధించి, వ్యక్తి గత ఛాంపియన్ షిప్ అందుకున్నాడు. అదేవిధంగా శిశు 12 విభాగంలో బి. నగేష్ 5 వ తరగతి 100 మీ, 200 మీ, 400 మీ. లో ప్రథమ స్థానాలు గెలుపొంది, వ్యక్తిగత ఛాంపియన్ అందుకున్నాడు. మొత్తంగా 9 మంది విద్యార్థులు అక్టోబర్ లో 6, 7 తేదీలలో బెంగుళూర్ లో జరిగే క్షేత్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఆచార్యులు అభినందించారు, శిక్షణ ఇచ్చిన పి ఈ టి లు జే సంతోష్, జైరామ్ ప్రబంధకారిని అభినందించారు, ప్రదనాచర్యులు రావుల రామన్న తెలిపారు.

## సొంతిల్లు కావాలా. క్వార్టర్ కావాలా. అభిప్రాయ సేకరణలో పాల్గొని విజయవంతం చేయండి

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)





మందమర్రి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు కావాలా. క్వార్టర్ కావాలా. అనే విషయమై సింగరేణి కార్మికుల నుండి వినూత్న పద్ధతిలో అభిప్రాయ సేకరణ, 11,12 తేదీలలో చేపట్టడం జరుగుతుంది. యాజమాన్యం మనకు గని /డిపార్ట్మెంట్ లోపల ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి అనుమతి నిరాకరించడం జరిగినది. కావున డ్యూటీకి కొంచెం ముందుగా వచ్చి గని బయట ఏర్పాటుచేసిన డబ్బాలో మేము ఇచ్చే స్లిప్పు పై మీ అభిప్రాయాన్ని టిక్ చేసి డబ్బాలో వేసి సొంతింటి కలపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేస్తున్న వినూత్న కార్యక్రమ పోరాటంలో మీ వంతు భాగస్వామ్యాన్ని అందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## రాజీ మార్గమే రాచ మార్గం లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

-బుగ్గారం ఎస్సై సతీష్

బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11





కేసుల్లో రాజీ మార్గం అనుసరిస్తే రాచ మార్గమేనని చెబుతూ ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలతును సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు.రాజీ మార్గమే రాజమార్గం పోరాడితే ఒక్కడే గెలుస్తారు కానీ రాజీపడితే ఇద్దరూ గెలుస్తారని ఆయన పేర్కొన్నారు.ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి,సత్వర న్యాయం అందించేందుకు, ఈనెల 13 న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. లోక్ అదాలత్లో వివిధ రకాల కేసులు, పాత పెండింగ్ కేసులు, పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయనీ,ప్రజలు తమ కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఇరు వర్గాల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చున్నారు.మరింత సమాచారం కోసం పోలీస్ అధికారులను సంప్రదించాలని ఎస్సై సతీష్ సూచించారు.

**తేదీ: 09.09.2025 రోజున మధ్యాహ్నం దాదాపు 12.00 గంట లకు ఆత్మకూరు గ్రామం నుండి గొల్లపల్లి కి వెళ్తుండగా మార్గ మధ్యలో నా బైక్ లో పెట్టిన కవర్ ఎక్కడో పోయింది. అందులో ఉన్న నా యొక్క ఒరిజినల్ ఇండియన్ పాస్ పోర్ట్ S9238148 పోయింది.. దొరికిన వారు కింది ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరూ...**

**సోమ దామోదర్, 9177605707**

**On 09.09.2025 at about 12 PM while I (Soma Damodhar, s/o Venkaiah, r/o Athmakur village, Gollapalli mandal of Jagtial dist proceeding to Gollapalli from Athmakur by motorcycle, I lost my cover which was kept in bike tank cover, in which I lost my Indian Passport No: S9238148. I searched about my passport, but vain. If anybody find my passport please inform me. Soma Damodhar, 9177605707**

## ఉపాధ్యాయుడు అడ్లగట్ట గంగాధర్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

-వినూత్న బోధనా పద్ధతులకు 'ఇండియన్ స్కూల్ అవార్డ్స్'లో ప్రత్యేక గుర్తింపు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11





విద్యా రంగంలో వినూత్న బోధనా పద్ధతులను ఆవిష్కరించి, గణితాన్ని సులభతరం చేయడానికి అద్భుతమైన కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుడు అడ్లగట్ట గంగాధర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన పురస్కారం లభించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ప్రతిష్టాత్మక ఇండియన్ స్కూల్ అవార్డ్స్ ఫంక్షన్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది.రోబో స్కూల్ చాంప్స్ ఫ్యూచర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో,సంస్థ చైర్మన్, డైరెక్టర్ అక్షయ్ అహూజా గారి అధ్యక్షతన ఈ అవార్డుల కార్యక్రమం ఐటీసీ హోటల్‌లో జరిగింది.ఈ సందర్భంగా గంగాధర్ తన వినూత్న బోధనా విధానాల గురించి వివరించారు.ముఖ్యంగా, ఆయన రూపొందించిన అంగులియా అబాకస్ 2.0 విధానం అబాకస్ స్పీడ్ క్యాలిక్యులేషన్స్‌లో ఒక నూతన ఒరవడిని సృష్టించింది.ఈ పద్ధతి ద్వారా వేలాది మంది విద్యార్థులు ఎటువంటి క్యాలిక్యులేటర్ సహాయం లేకుండానే అత్యంత వేగంగా లెక్కలు చేయగలుగుతున్నారు. అంతేకాకుండా, పది చేతివేళ్లను ఉపయోగించి 1 నుండి 100 వరకు గుణకారం ఎక్కాలను సులభ రీతిలో నేర్చుకునేలా ఆయన బోధిస్తున్నారు.గంగాధర్ బోధనా పద్ధతులు విద్యార్థులలో గణితం పట్ల భయాన్ని పూర్తిగా తొలగించడమే కాకుండా,వారిలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు దోహదపడుతున్నాయి.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 10న జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.ఈ పురస్కారం కేవలం ఆయనకు మాత్రమే కాకుండా,తెలంగాణ విద్యా రంగానికి కూడా గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చింది. అడ్లగట్ట గంగాధర్ వంటి ఉపాధ్యాయులు విద్యా బోధనలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు భవిష్యత్తు తరాలకు గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి వారి అంకితభావానికి, కృషికి ఈ జాతీయస్థాయి గుర్తింపు ఒక గొప్ప ప్రోత్సాహం.

## ఇందిర మైండ్లు త్వరగా పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

-గృహ నిర్మాణం శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి

కామారెడ్డి , సెప్టెంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహాలను నిర్మించుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని కోనాపూర్, సంగోజీపేట గ్రామంలో పీడీ హౌసింగ్ పర్యటించి వివిధ నిర్మాణ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు .ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమంలో A గోపాల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), వినీత్ ఏ ఈ (హౌసింగ్), బాన్సువాడ , సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీకి నిధులు మంజూరు చేయాలని వినూతన రీతిలో నిరసన

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీకి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోదాడ బహుజన నాయకులు రాయిరాల సుమన్ మౌర్య రోడ్డు పై మురికి నీటిలో కూర్చొని వినూతన రీతిలో నిరసన తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2008 లో పేద ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం ఇంటి స్థలానికి ఇవ్వాలి అనే గొప్ప సంకల్పంతో 11 ఎకరాల భూమి రైతుల నుండి సేకరించటం జరిగింది. ప్రభుత్వం అర్హులను ఎంపిక కూడా చేసింది. ఆ నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు మారినా నేటికి రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. కనీసం మట్టితో అయిన గుంటలు పూడ్చమని గతం ఉన్న కార్యదర్శులకు, ఎంపిడిఓ లకు, జిల్లా పంచాయతీ అధికారులకు కలెక్టర్ లకు, ప్రగతి భవన్ లో కూడా దరఖాస్తు ఇవ్వటం జరిగిందని తెలిపారు. కాలిని కి మాత్రం ఇందిరమ్మ అనే పేరు పెట్టి కాలినిని పట్టించుకోలేని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పేరు చెప్పుకొని గెలిచి ఎలా కొనసాగుతారు అన్నారు. ఇందిరమ్మ పై గౌరవం ఉన్న ఇందిరమ్మ కాళినికి నిధులు ఇవ్వాలి లేని ఎడల కోదాడ ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.

## జిల్లాలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, సెప్టెంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## తిమ్మాపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి లో విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ అశోక్ గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ బన్సీలాల్ గారు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న శుభ సందర్భంలో పలువురు ఇరువురిని శాలువా జ్ఞాపక సర్టిఫికెట్లతో అభినందించారు ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గారు మరియు డైట్ ప్రిన్సిపల్ శ్రీరామ్ కొండయ్య గారు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం బాధ్యులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కలిసి వినతిపత్రం అందజేసిన టి ఆర్ నగర్ గ్రామ సభ్యులు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన మేడం గారికి కలసి రాబోయే దసరా పండుగ మరియు దుర్గ దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మరియు జమ్మి ప్రోగ్రామ్స్... ఇవి అన్నింటికి కొన్ని సౌకర్యాలు కల్పించాలి అని మేడం గారిని కోరడం తో తప్పకుండా చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది గ్రామస్తులని కోటగిరి మోహన్ కొండ నాగేంద్ర కోటగిరి సుమన్ ప్రతాప్ బాబన్న వేణు మేడం గారిని కలవడం జరిగింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వీధి దీపాలు వెలుగక చీకట్లోనే ప్రజల బతుకులు

-కానిపర్తి గ్రామాన్ని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( సెప్టెంబర్ 11)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో రాత్రి అయితే చాలు ప్రజలు నిత్యవసర సరుకుల కోసం కిరాణా షాప్ కు వెళ్లడానికి భయపడుతూ టార్చ్ లైట్స్ పట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. ఒక వీధికి ఒక్కంటికి ఆరు నుండి ఏడు వీధిలైట్స్ ఉన్నా కూడా ప్రయోజనం లేకుండా పోయిందాని అందులో ఏ ఒక్కటి కూడా



వెలగడం లేదని, అధికారులు దీన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం అవడంతో పాములు ,తేళ్లు , ఇతరత్ర ప్రాణాంతక జీవరాసులు సంచరిస్తాయని రాత్రిపూట బయటకు వస్తే తెలియక దానిపై కాలు వేసినచో పాము కాటు వలన ప్రజల ప్రాణాలు పోతాయని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసేటట్లు ఉన్నాయని కానిపర్తి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సర్పంచ్ లేకపోవడంతో స్పెషల్ అధికారులు ఉన్నా కూడా ఇలాంటి దుస్థితి ఏర్పడడం సూచనీయమని వెంటనే అధికారులు స్పందించి వీధిలైట్లు కొత్తవి ఎమర్చేలా చూడాలని ప్రజలు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా కోదుమూరి మధుసూదన్ జన్మదిన వేడుక

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11:

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత, ప్రముఖ వ్యాపారవేత్త కోదుమూరి మధుసూదన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మధుసూదన్‌ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పాపటపల్లి మాజీ సర్పంచ్ దుంపటి నగేష్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు అరేంపుల



వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు దుంపటి లక్ష్మణ్, కరాటే వేణు, పాపడపల్లి గ్రామ నాయకులు మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, కోదుమూరి మధుసూదన్ ఎల్లప్పుడూ పార్టీ కార్యకలాపాలకు అండగా నిలుస్తూ, ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి ఆయన కృషి కీలకమని, భవిష్యత్తులో మరింత ప్రభావవంతమైన నాయకత్వం వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ బలోపేతం దిశగా ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. మధుసూదన్ లాంటి అంకితభావం కలిగిన నాయకులు పార్టీకి శక్తినిచ్చే స్ఫూర్తిదాయక శక్తులని వ్యాఖ్యానించారు.

# మల్లంపాడు రైతులకు న్యాయం చేయండి

-భూ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి.

-అసలైన భూ నిర్వాసిత రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి.

-మాది భూమి అంటూ నకిలీ పత్రాలు తీసుకొచ్చే వారిపై చర్యలు తీసుకోవాలి.

మణుగూరు సెప్టెంబర్ 11, తెలంగాణ పత్రిక.

భూమిని నమ్ముకున్న రైతు ఆరుగాలం కష్టపడి పనిచేసి పం డించుకున్న పంటకు గిట్టుబాటు ధర రాక, వచ్చిన దాని తోనే సరిపెట్టుకునే రైతుకు, కష్టం వస్తే ఆదుకునే వారు లేకపోవడం తో గుండె ధైర్యం చెదిరి ఆత్మ హత్యలు చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు.అదే రైతు అని చెప్పుకుని మోసాలకు పాల్పడే కొందరు నకిలీ రైతులు, అసలైన రైతుల ను మోసం చేస్తే, ఎలా రైతు ఎవరికి చెప్పుకోవాలి. గత వారం పది రోజులుగా మణుగూరుకు చెందిన మల్లంపాడు 853 సర్వే నెంబరు గల రైతుల భూములను, సింగరేణి యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపి ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం రైతుల వద్ద 850 ఎకరాల భూమిని కొనుగోలు చేసే ప్రయత్నం లో భాగంగా రైతులకు అర్ అండ్ ఆర్





ప్యాకేజీ ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో బిసి సమాజిక వర్గానికి చెందిన కొందరు నకిలీ పత్రాలు సృష్టించు కొని, అసలైన భూ నిర్వాసిత రైతుల భూములను స్వాధీనం చేసుకుని, సింగరేణి యాజమాన్యం ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పొందాలనే తపనతో అసలైన భూ నిర్వాసిత రైతుల పై దాడికి దిగి కర్రలు చేత పుచ్చుకొని రైతుల తలలు రక్తాలు కారెట్టు పగుల గొట్టి ఆసుపత్రి పాలు చేసిన సంగతి తెలిసిందే.అయితే జరిగిన సంఘటన మరువక ముందే సందులో.. సడేమియా లా ఆదివాసి గిరిజనలు మళ్ళంపాడు రైతుల భూములు మావెనంటు అడ్డుతగిలి అసలైన రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఇదే అదనుగా భావించి ఆదివాసీలు,భూ హక్కుదారులకు చెందిన భూముల దగ్గరకు వెళ్లనియడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వందకు పైగా భూహక్కు దారు రైతులు గురువారం ఒక్క చోట చేరి, గత కొన్ని రోజుల క్రితం రెవెన్యూ, డిప్యూటీ కలెక్టర్,సింగరేణి అధికారులు పారదర్శకంగా నిర్వహించిన భూ సర్వే ప్రకారం భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి,లేదంటే తిరిగి సర్వేకాని నకిలీ పత్రాలు సృష్టించి ప్యాకేజీ పొందాలని చూసే వారికి అవకాశం కల్పించిన అడ్డుకుంటామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు భునివాసిత రైతులు.

# సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నయా దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

భద్రాద్రి/కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయమని, ఆ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో పోరాట వారోత్సవాలను ప్రారంభించి, అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనను కూల్చేందుకు, జమీందారీ వ్యవస్థను అంతం చేసేందుకు రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలతో వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల విగ్రహాలు, స్మారకాలు ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే ప్రజలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అలాగే ఈ నాయకుల పేర్లు ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్య పుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. నిజానికి అన్ని వర్గాల ప్రజలు ప్రాణత్యాగం చేసిన పోరాటమే తెలంగాణ విముక్తి దినోత్సవానికి మూల కారణమని గుర్తుచేశారు. సెప్టెంబర్ 17 నాడు కమ్యూనిస్టు పోరాటాల ఒత్తిడికే హైదరాబాదు సంస్థానం భారతదేశంలో విలీనమైందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో పోరాట వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో విలీన దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుతామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, విజయలక్ష్మి, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యుల్ని ప్రమర్శించిన

-మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11

కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్. పేలడంతో ఒక ఇల్లు ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అదేవిధంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇవ్వడంతోపాటు జిల్లాకలెక్టర్ తో మరియు హెచ్.పీ గ్యాస్ మేనేజర్ తో మాట్లాడి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు , తక్షణమే వారికి సహాయం అందేలా చర్యలు తీసుకోగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## 13న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల – ప్రతినిధి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక)



రాజీమార్గం రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. ఈ నెల13 వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 5 నెలలుగా అందని మిషన్ భగీరథ కార్మికుల జీతాలు



సంగారెడ్డి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

5 నెలలుగా జీతాలు అందక మిషన్ భగీరథ కార్మికులు అవస్థలు పడుతున్నారు.సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిదిలో ఉన్న పాంపాడ్ మిషన్ భగీరథ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి..దాంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు.వేతనాలు చెల్లించండి అంటూ పలు మార్లు అధికారులకు,కాంట్రాక్టర్లకు విన్నపించుకున్న కనికరం లేకుండా మిమ్మల్ని విధులను నుంచి తొలగించి వేరే కార్మికులను తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.అధికారులు వెంటనే మా పై దయతలచి సకాలంలో మా వేతనాలు చెల్లించాలని అధికారులను,కాంట్రాక్టులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిర్పూర్ లో నూతన గ్రామపంచాయతీ భవనం ఆవిష్కరణ

మల్లాపూర్ సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక



మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో కాంగ్రెస్ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారు.అని పేర్కొన్నార్.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



కామారెడ్డి ,సెప్టెంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణుల బృందం ప్రజలకు మార్గదర్శనం చేయాలని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు అన్నారు ప్రజలకు తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 1930 నంబర్ లేదా www.cybercrime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని తెలిపారు. సైబర్ నేరాల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, మోసానికి గురైన వెంటనే సమాచారం ఇస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, తెలియని లింకులు లేదా అప్లికేషన్లు మొబైల్‌లో వినియోగించవద్దని, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావ సైబర్ క్రైం జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీధర్, సైబర్ వారియర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల నమోదుకు ఈనెల 30 వరకు గడువు

## వ్యవసాయ అధికారి సారిక

సంగారెడ్డి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా మండల వ్యవసాయ అధికారి సారిక గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు తమ పొలాల్లో వేసిన పంటల వివరాలను తమ గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు తెలిపి, వాటిని ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో నమోదు చేసుకోవడం ద్వారా సిసిఐ లో అమ్మడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. కావున ఈనెల 30వ తేదీ వరకు రైతులు తమ పట్ట పాసుబుక్కులను తీసుకొని ఆయా కస్టర్ల ఏఈఓ లను కలవాలని ఆమె కోరారు.

## పెద్దాపూర్ ఎం జె పి పాఠశాల లో ఆకస్మిక తనిఖీ

-విద్యార్థులకు మెనూ ప్రకారంగా ఆహారం అందించాలి

-ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి



ఆత్మకూర్ సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారంగా ఆహారాన్ని అందించాలని స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మండలంలోని పెద్దాపూర్ మహాత్మా జ్యోతి పూలే బాలికల పాఠశాలలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రైస్ గది,వంటసామాగ్రి గది,వంట గది,కూరగాయలను , డైనింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి రికార్డుల పరిశీలన చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి తగు సలహాలు,సూచనలు చేశారు. మండలంలోని ఆయా హాస్టల్స్ లో విద్యార్థులకు సక్రమంగా రుచికరమైన పౌష్టికాహార భోజనం అందించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

## ఇంట్లో ఉన్న బైకును చోరీ చేసిన గుర్తు తెలియని దొంగలు

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 11, (తెలంగాణ పత్రిక)

ఇంట్లో ఉన్న బైకును చోరీ చేసిన సంఘటన బుధవారం రాత్రి మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన గుండ్లపల్లి నర్సిరెడ్డి ఇంటిలో తన ద్విచక్ర వాహనాన్ని ఇంట్లో ఉంచి నిద్రకు ఉపక్రమించగా గుర్తు తెలియని వ్యక్తులు గేట్ నుండి దూకి ఇంట్లోకి చొరబడి బైకును అవహరించారు. ఈ విషయమై మునగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నర్సిరెడ్డి తెలిపారు.

## కొత్తగూడెం నుండి బెల్గావి ఎక్స్ప్రెస్, కాజీపేట రైళ్ళను పునరుద్ధరించాలి

-మణుగూరు నుండి తిరుపతికి, షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలి

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకాకతీయ ఎక్స్ప్రెస్ ను కొత్తగూడెం నుండి మణుగూరు వరకు పెంచి నడపాలి,కొత్తగూడెం ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ కువెళ్లే దారిని రీ ఓపెన్ చేయాలి,కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి,విలేకరులకు సీనియర్ సిటిజన్స్ కు రైల్వేస్ లో ఉచిత ప్రయాణ పాసులు కల్పించాలి,సౌత్ సెంట్రల్ రైల్వే ఏవో రాజేంద్ర బాబు ను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించిన సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి,సౌత్ సెంట్రల్ రైల్వే బి డి సి ఆర్ రోడ్ ఏవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్ర బాబును సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సాల్వతో పుష్పగుచ్చాలు అందించి సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది,ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం నుంచి బెల్గావి ఎక్స్ప్రెస్ ను గతంలో రద్దు చేశారని ఆ రైలును తక్షణం పునరుద్ధరించాలని, అదేవిధంగా కాజీపేట నుండి కొత్తగూడెం వరకు రైలును తక్షణం పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేశారు, కాకతీయ ఎక్స్ప్రెస్ ట్రైన్ గతంలో మణుగూరు వరకు నడిపారని దానిని ప్రస్తుతం కొత్తగూడెం వరకు మాత్రమే నడుపుతున్నారని తిరిగి మణుగూరు వరకు పెంచి నడపాలని కోరారు,డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన డబ్లింగ్ రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా కారేపల్లిలో రెండవ ప్లాట్ ఫామ్ కొత్తగూడెంలో మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ నిర్మించాలని చెప్పారు కొత్తగూడెం కేంద్రం నుండి అటు కొవ్వూరు రైల్వే లైను ఇటు భద్రాచలం మీదగా ఛత్తీస్ గడ్ కీరండోల్ వరకు రైల్వే లైన్స్ పూర్తి చేయడం ద్వారా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు, కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ వద్ద గతంలో రైల్వే ట్రాక్ పై ఉన్న దారిని మూసివేశారని దీనివలన మార్నింగ్ వాకర్సు పాదాచారులు, టూ వీలర్స్ మీద వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఈ దారిని ఏర్పాటు చేయాలని కోరారు పైన తెలిపిన రైల్వే సమస్యలను గౌరవ ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి,ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో పాటు ఇండియన్ రైల్వే అధికారులకు మరియు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించడం జరిగిందని వివరించారు, ఈ సందర్భంగా రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్. ఎ.ఓ. రాజేంద్ర బాబు మాట్లాడుతూ తప్పనిసరిగా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పెంచి నడుపుతామని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు,త్వరగా పూర్తి చేపిస్తామని, బెల్గావి కాజీపేట రైళ్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని, కొత్తగూడెం రాజీవ్ పార్క్ వద్ద దారి ఏర్పాటుకు పరిశీలన చేసి వాకర్స్ పాదాచారులు, టూ వీలర్స్ వెళ్లే విధంగా దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## కొడిమ్యాలలో స్వామి వివేకానంద విగ్రహానికి ఘన నివాళులు

-స్వామి వివేకానంద ప్రతిష్ఠ దినోత్సవం వేడుకగా నిర్వహణ

కొడిమ్యాల, సెప్టెంబర్ 11: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ దినోత్సవం గురువారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు కంచర్ల గంగాచారి అధ్యక్షత వహించగా, ఆయన స్వయంగా స్వామి వివేకానంద మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు, సేవా సంస్థలు పెద్దఎత్తున హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవా సంస్థ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సమిష్టిగా వీరి పాలుపంచుకోవడం ద్వారా కార్యక్రమం మరింత వేడుకగా మారింది. ప్రజా స్పందన: గ్రామస్తులంతా స్ఫూర్తిదాయక నాయకుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఈ కార్యక్రమం జరిగిందని అభిప్రాయపడ్డారు. వివేకానంద కమిటీ అధ్యక్షులు గంగాచారి మాట్లాడుతూ వివేకానంద, మతం. ఆధ్యాత్మికత పట్ల తొలి దశలోనే మొగ్గు చూపాడు. 18 సంవత్సరాల వయస్సులో, రామకృష్ణను కలుసుకుని, ఆయన అంకితభావంతో కూడిన శిష్యుడయ్యాడు, తరువాత సన్యాసి. ప్రతిజ్ఞను స్వీకరించాడు. రామకృష్ణ మరణం తరువాత, వివేకానంద భారత ఉపఖండం అంతటా సంచరించే సన్యాసిగా విస్తృతంగా ప్రయాణించాడు , అప్పటి బ్రిటిష్ ఇండియాలో భారతీయ ప్రజలు తరచుగా ఎదుర్కొనే కఠినమైన జీవన పరిస్థితుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నాడు , సామాజిక సేవలను స్థాపించడం ద్వారా వారి బాధలను తగ్గించడానికి ఒక మార్గాన్ని వెతికాడు కానీ మూలధనం లేదు. 1893లో, అతను చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో పాల్గొనడానికి యునైటెడ్ స్టేట్స్‌కు వెళ్లాడు , అక్కడ అతను "అమెరికా సోదరీమణులు మరియు సోదరులు..." అనే పదాలతో ప్రారంభమయ్యే ఒక మైలురాయి ప్రసంగం చేశాడు. అతని శక్తివంతమైన సందేశం హిందూ ఆధ్యాత్మిక ఆలోచనను పరిచయం చేసింది మరియు మత సహనం మరియు సార్వత్రిక అంగీకారం రెండింటినీ సమర్థించింది. ప్రసంగం. లోతైన ముద్ర వేసిందిబీ ఒక అమెరికన్ వార్తాపత్రిక అతన్ని "దైవిక హక్కు ద్వారా వక్త మరియు నిస్సందేహంగా పార్లమెంటులో గొప్ప వ్యక్తి"గా అభివర్ణించింది. అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సంస్థ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక





కొత్తగూడెం : రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేదీ, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే సునీతా రెడ్డి

నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్. 11(తెలంగాణ దినపత్రిక)





గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతులు చేపట్టిన ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌడిపల్లి సబ్స్టేషన్ నుండి 50యంవిఏ బూస్టర్ ను అక్రమంగా సదాశివపేటకు తరలించడంపై విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. విద్యుత్ అధికారుల తిరువళ్ళ కౌడిపల్లి,కూల్చారం,చిలిపిచేడ్ మండలాల్లో లోవోల్టజి విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని,తక్షణమే వేరే ప్రాంతానికి తరలించిన బూస్టర్ పదిరోజుల్లో యధావిధిగా అమర్చాలని ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనియెడల మరొకసారి పెద్ద ఎత్తున ధర్నా రాస్తా రోకో చేపట్టాల్సి వస్తుందని విద్యుత్ అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి,కూల్చారం, చిలిపిచేడ్ మండలాలకు చెందిన బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రైతుల సంక్షేమం కోసం నిర్విరామ కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్





-రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం.
-గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ దే.
-వడగళ్ల వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యానికి నష్ట పరిహార చెక్కులు పంపిణీ..
-రైతుల అభివృద్ధికి మార్కెట్ కమిటీ నిధుల వినియోగం..
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై మార్కెట్ కి సంబందించిన పలు అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. తదుపరి ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో పోసిన దాన్యం వర్షానికి వరదలో కొట్టుకుపోయిన సందర్భంగా రైతుల ధాన్యానికి గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం తరుపున నష్ట పోయిన రైతులు అయిన చుంచు మల్లయ్య కి 14,710/ సారయ్య కి 19,635 /- మరియు రాములు కి 6,705 /- రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను పంపిణీ చేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు ఎంతవరకు యూరియా అందజేయడం జరిగింది ఇంకా ఎంత వరకు యూరియా అందజేయాలనే అంశాలపై మరియు మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై సాధారణ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందన్నారు. పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు యూరియా అందించే విషయంలో రైతులకు ఇబ్బందులు లేవు అని వర్షకాలం యాసంగి పంటలో వడగళ్ళ వర్షం కురిసి వరి ధాన్యం కొట్టుకుపోవడంతో మార్కెట్ ను సందర్శించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం మార్కెట్ చైర్మన్, మ్యానేజర్ ప్రవీణ్ మా సూచనల మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరిగిందని ప్రభుత్వం నుండి నష్ట పరిహార చెక్కులను నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారి అందించడం జరిగిందన్నారు. రైతుల కోసం నిరంతరం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మని. నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరతలేదని కావాలనే కొంతమంది ప్రజలను రెచ్చగొడుతున్నారని నాకు రైతుబిడ్డగా రైతు నాయకుడిగా పూర్తిస్థాయిలో వ్యవసాయంపై అవగాహన ఉందని రైతులందరూ సంతోషంగా ఉన్నారని ప్రతి గ్రామంలో ప్రతి రైతు పంటకు రెండో సారీ మూడో సారీ యూరియాను చల్లడం జరిగిందని 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక యూరియా వేషం వేసుకొని రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రైతులను హరిగోసపుచ్చుకున్నారని వడ్ల కటింగ్ పేరుతో ఐదు కిలోలు 10 కిలోలు 20 కిలోలు కటింగ్లు పెట్టారని ఒకవేళ వడగండ్ల వర్షం పడితే సగం సగం మాట్లాడుకునే పరిస్థితి అప్పుడు ప్రభుత్వంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వడ్ల కటింగ్ లేకుండా దించిపిస్తున్నామని తడిసిన మరియు రంగు మారిన ముక్కిపోయిన గింజ కటింగ్ లేకుండా రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వడ్లు దిగుమతి చేపించడం జరిగిందని అలాగే విక్రయించిన వడ్లకు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఏ ఊరికి వెళ్లిన గత ప్రభుత్వం రైతులను ఏవిధంగా ఇబ్బందులు పెట్టినది అని రైతులే చెప్తారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామానికి వెళ్లిన రైతులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఎండబెడతారని అన్నారు. రైతుల కోసం నియోజకవర్గంలో అదనంగా 13 నుండి 1400 మెట్రిక్ టన్నుల యూరియాను దింపి నిల్వ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను చేపడుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ సంఘం ఖాతాలో ఉన్న దాదాపు మూడు కోట్ల రూపాయలను రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి, డి ఎ. ఎం ప్రవీణ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు వ్యవసాయ మార్కెట్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక




కొత్తగూడెం : యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. పాల్వంచ (నవభారత్) కెఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు, జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు మరియు పాల్వంచ ఎస్సై సుమన్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ అమీన్పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అమీన్పూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశీలించి, లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఆస్థి సంబంధిత నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నిఘా పెంచాలని ఆదేశించారు. ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. డైల్ 100 కాల్స్కు వెంటనే స్పందించడంతో పాటు, సిటిజన్స్ ఫీడ్బ్యాక్ QR కోడ్ స్టేషన్లో స్పష్టంగా కనిపించేలా ఉంచాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, సమస్యలను ఓపికగా విని పరిష్కరించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న ప్రధాన కూడళ్లలో కఠినంగా ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని, నేరాల నియంత్రణలో కీలకమైన సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా షాపింగ్ మాల్స్, షాపులు, పెట్రోల్ బంక్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భనలో పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షెట్టి పేట కోర్టులో సెప్టెంబర్ 13న లోక్ అదాలత్

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక)




లక్షెట్టిపేట కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ లక్షెట్టి పేట కోర్టులో సెప్టెంబర్ 13న లోక్ అదాలత్ ను నిర్వహించనున్నారని వెల్లడించారు. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసులకు సంబంధించి లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. రాజీ మార్గమే మంచి మార్గమని ఆమె వెల్లడించారు. ఈ విషయాన్ని జన్నారం మండల ప్రజలు, కక్షిదారులు గమనించి లక్షెట్టి పేటలో నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు.

## తెలంగాణ భూముల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా కాశిమల్ల విజయ్ కుమార్ నియామకం

నల్లగొండ జిల్లా సెప్టెంబర్ 11( తెలంగాణ పత్రిక):-:-



తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి, నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా, చందన పల్లి గ్రామానికి చెందిన కాశిమల్ల విజయ్ కుమార్ గురువారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## చివరి భూములకు నీరు అందించాలని రైతు సంఘం ధర్నా



తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11

తల్లాడ స్థానిక మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ మండలంలోని పినపాక రెవిన్యూ పరిధిలో వైరా ప్రాజెక్టు నాలుగవ నంబరు కాలువలో ఉన్న చెత్తను పూడికను తొలగించి చివరి భూముల వరకు నీరు అందించి పంటలను కాపాడాలని అన్నారు రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఒకవైపు యూరియా కొరత మరోవైపు ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు ఉన్న సరైన ప్రణాళిక లేని కారణంగా కాలువలను ఖరీఫ్ సీజన్ కు ముందే రిపేర్లు చేయించని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది వీటికి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణమని అన్నారు వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిచో రైతులందరికీ సమీకరించి నీళ్లు వచ్చేవరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నాని ఉద్దేశించి సాగునీటి అధికారి డిఈ మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ధర్నాను విరమించారు కలకోడిమ రెవెన్యూ పరిధిలోని కాలువ గట్లను ఆక్రమణలకు గురవుతున్నాయి అట్టి ఆక్రమణ తొలగించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది తొలగిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణ కృష్ణయ్య అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య సేలం పకీరమ్మ ఆదూరి జీవరత్నం షేక్ నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



మండల కేంద్రానికి చెందిన జడల బక్కయ్య (70) అనే వ్యక్తి గురువారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై సంజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జడల బక్కయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. బాధితుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# దివ్యాంగులకు ఉచిత శిక్షణ



చిగురుమామిడి,సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక):

యూత్4 ఫౌండేషన్ సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో ఉచిత శిక్షణ,ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్,మోరే కృష్ణ,తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఉపాధిపై ఉచిత శిక్షణ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు కంప్యూటర్,టైలరింగ్,ఎలక్ట్రిషన్, ప్లంబింగ్,బ్యూటిషన్ తదితర కోర్సుల్లో 30రోజులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు.కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని కోర్సును బట్టి లోన్,వృత్తి సామాగ్రిని అందజేస్తామని అన్నారు.దివ్యాంగులు ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులని,దరఖాస్తు చేసుకోవడానికి చిగురుమామిడి మండల కేంద్రంలోని కే.డి.సి.సి బ్యాంక్ సమీపంలోని యూత్4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో ఫోన్ నెంబర్ 9281152803ను సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కోఆర్డినేటర్ చల్లూరి రాజు,గూడ లక్ష్మి, మాతంగి సాయి చరణ్,పాశం ఎల్లయ్య,మల్టీ ట్రైనర్ రహీం,గ్రామంలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసులకు మందులు పంపిణీ



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్11(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని రాంనగర్ కాలనీ వాసులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు గురువారం రాంనగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కాలనీవాసులకు బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. భారీ వర్షాలు పడుతున్న దృశ్య ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి ఏఎన్ఎం కల్పన, ఆశా వర్కర్ వజ్ర, మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడిన నెరడిగొండ జి యువ నాయకులు భూమేష్

-ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 11 :-

సిరికొండ మండలంలోని నెరడిగొండ జి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భూమేష్ తో పాటు గ్రామస్తులు దాదాపు 50 మంది ఈరోజు అధికార కాంగ్రెస్ పార్టీని తలదన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకులు భూమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నంత కాలం ఎక్కడ మోసపోతానో అన్న భయమే ఉండేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటనలు చూసి వారే ఈ బోథ్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయగలరని భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రానున్నది మన ప్రభుత్వమేనని అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్, మాజీ ఉప సర్పంచ్ చందు గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ వలసలు

-స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం..

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 11

ములుగు జిల్లా( నూగురు) వెంకటాపురం మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి .మరియు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆదేశాల మేరకు వీరభద్రవరం గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్స్ మరియు కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు పతనం మొదలైంది, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని. రైతులకు యూరియఅందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలయమైందన్నారు-తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలైన రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంద న్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను



బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించడంతో. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలు తెలుసుకొని బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకుంటున్నారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ య పార్టీ వీరభద్రావరం గ్రామ సీనియర్ నాయకులు గుమ్మెల్ల పురుషోత్తం. మంచెర్ల నాగేశ్వరరావు. బట్ట నాగేందర్. పొనగంటి కృష్ణారావు. మంచెర్ల నాగరాజు. పోడెం సురేష్. సోలం సుధాకర్.బంద సాంబం. కొక్కురి రాజు. బట్ట పురుషోత్తం. మాటూరి వెంకటేష్. పొనగంటి ప్రసాద్. బట్ట శ్రీనివాస్ సోలం హెూంపతి కార్యకర్తల ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ నుంచి . బి ఆర్ యస్ పార్టీలో కీ భారీగా చేరినవారికీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసారు. వారి వివరాలు కాంగ్రెస్ నాయకులు బట్ట నాగేష్. వారి కుటుంబం. బంద రాము. వారి కుటుంబం. యూత్ లీడర్ లంజపల్లి చంటి. వారి కుటుంబం. గుద్దేటి అరుణ్ కుమార్ వారి కుటుంబం. లంజపల్లి అశోక్ వారి కుటుంబం. గద్దల ధనుంజయ్ వారి కుటుంబం. గుద్దేటి చరణ్ వారి కుటుంబం. వారి కుటుంబం. కట్టం అభిషేక్ వారి కుటుంబం. ఇండ్ల శివ వారి కుటుంబం.మరియు సుమారుగా 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ యస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్రవరం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంచర్ల పురుషోత్తం. బట్ట నారాయణ. బట్ట శేఖర్.బంద ప్రసాద్. దర్రాజు కృష్ణమూర్తి.మునిగేలా హరిస్వత్రం. బట్ట చిరంజీవి. బట్ట వెంకటేశ్వర్లు. పోనగంటి శ్రీహరి నారాయణ దాసు. మాచర్ల సమ్మయ్య. మాటూరు వెంకటేశ్వర్లు. మాంచెర్ల అబ్బరాజు. మాంచెర్ల సాంబం.గుమ్మేళ్ల సాంబశివరావు. పున్నం శ్రీనివాసరావు. పున్నం లక్ష్మణరావు. మంచర్ల రాములు.సొలం చంటి. మాటూరి లక్ష్మణరావు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల పేరున స్మృతివనం ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

-తెలంగాణలో కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర.

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

-కరీంనగర్ లో సిపిఐ భారీ బైక్ ర్యాలీ తో వారోత్సవాలు ప్రారంభం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల కోసం హైదరాబాద్ లో స్మృతివనం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశాడు. తెలంగాణలో కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర అని,సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదని వెంకటరెడ్డి హెచ్చరించారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో లో గురువారం ఘనంగా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కొతీరాంపూర్ బైపాస్ రోడ్డులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్ర నేతల్లో ఒకరైన బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బద్దం ఎల్లారెడ్డి విగ్రహం నుంచి సిపిఐ కోతిరాంపూర్, కమాన్,బస్టాండ్,తెలంగాణ చౌక్ మీదుగా వెంకటేశ్వర టెంపుల్ ముందు గల అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనభేరి విగ్రహానికి పూలమాల వేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సంధర్బంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు,ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖాలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ రాష్ట్రానికి (తెలంగాణకు) స్వాతంత్ర్యం రాలేదని,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల, దేశ్ ముఖ్ల, రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుద




రైతాంగ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి,రావినారాయణరెడ్డి, మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతో వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారని, అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, బానిసత్వం పోవాలని,దున్నేవాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు. వీరోచితంగా సాగిన ఆ మహత్తర పోరాటంలో 3,000 గ్రామాలు విముక్తి కాబడి, 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని,10 లక్షల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని వెంకటరెడ్డి తెలిపారు. కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. బిజెపి నేతలు తెలంగాణ విమోచన దినమంటూ,కాంగ్రెస్ నేతలు సమైఖ్యత దినోత్సవమంటూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అది ముమ్మాటికీ తెలంగాణ విలీన దినోత్సవమేనన్నారు.చరిత్రను వక్రీకరించే నాయకుల్లారా ఖబర్దార్ అని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. 4500 మంది ప్రాణాలు పోగొట్టుకున్న త్యాగాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్ లో అమరవీరుల కోసం స్మృతి వనంతో పాటు రైతాంగ సాయుధ పోరాటంలో ఎన్ కౌంటర్లు జరిగిన స్థానంలో వారి స్మారక స్మృతి,వనాలతో పాటు స్థూపాలు ఏర్పాటు చేయాలని వెంకటరెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కరీంనగర్ జిల్లా పాత్ర కీలకంగా ఆనాడు ఉందనీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అగ్ర నేత బద్దం ఎల్లారెడ్డి తో పాటు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి లాంటి ఎంతోమంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారని, ఈ ప్రాంత ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ శ్రేణులు కంకణ బద్దులు కావాల్సిన అవసరం ఉందని అమరులు చూపిన బాటలో నడుస్తూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయురాలు స్వరూప రాణి ని అభినందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ : సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక )

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ హిందీ ఉపాధ్యాయురాలు స్కూల్ అసిస్టెంట్ ఎం. స్వరూప రాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా విద్యాశాఖాధికారి సమక్షంలో స్వరూప రాణి ని ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుసీలాబాయి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కృషి, అంకితభావం ద్వారా పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చిన ఎం. స్వరూప రాణి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ స్థిరంగా నిలబడింది

**-దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను దీటుగా ఎదుర్కొని నిలిచిన మోది సర్కార్...**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

కరీంనగర్ తెలంగాణ పత్రిక sep11:

పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేడు నేపాల్ దేశాలు ఆయా దేశ అంతర్గత శత్రువులు , విదేశీ కుట్రలకు బలైపోయి ప్రభుత్వాలను కోల్పోయాయని , భారతదేశంలో మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా 11 ఏళ్లుగా ప్రతిపక్షాలు, దేశ వ్యతిరేక అంతర్జాతీయ శక్తులు అనేక కుట్రలు ,కుతంత్రాలు చేసిన ప్రజలంతా అండగా నిలిచి, మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయవంత పాలన దేశ వ్యతిరేక శక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో అక్రమ కార్యక్రమాలకు తెరలేపి , అశాంతిని సృష్టించాలనుకున్న వాటన్నింటినీ మోడీ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొని స్థిరంగా నిలబడిందన్నారు , ప్రధాని మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. ముఖ్యంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. కొన్ని దేశాలు యుద్ధాల బాట పడితే , మరికొన్ని అంతర్జాతీయ విదేశీ శక్తుల కుట్రల కు బలైపోతున్నాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేపాల్ దేశాలు శాంతియుత నిరసనలు, ఆందోళన ముసుగులో ప్రభుత్వాలు పడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాయన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కూల్చడానికి దేశ వ్యతిరేక శక్తులు 11 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేసినా విఫలమయ్యారని తెలిపారు. ముఖ్యంగా ఈ 11 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్ ప్రభుత్వం కూలింది , నేపాల్ లో అల్లరి చేలరేగుతుంది , జపాన్ ప్రధాని రాజీనామా చేశారు, 11 ఏళ్లలో పాకిస్తాన్ కు ఆరుగురు ప్రధానులు, యూకే లో 5పీఎంలు, యుఎస్ లో 4అధ్యక్షులు , శ్రీలంకలో 4 అధ్యక్షులు, ఫ్రాన్స్ ఇద్దరు అధ్యక్షులు వంటివి జరిగాయని , ఆ దేశాల్లో జరిగిన ప్రభుత్వాల మార్పులకు గల కారణాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రధానంగా సిఏఏ వ్యతిరేక నిరసన, నకిలీ రైతు నిరసన , అగ్ని వీర్ నిరసన , వక్ఫ్ సవరణ నిరసన లు మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జరిగాయన్నారు. ఆయా ఆందోళన సమయాల్లో ఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా , విధ్వంసం సృష్టించిన ఒక్క తూటా పేల్చకుండా సమయమనంతో మోడీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి అనవసర రాద్ధాంతం చేసిందని , ఇవన్నీ కూడా మోడీ ప్రభుత్వం పై దురుద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్న కార్యక్రమాలేనని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పనితీరు కొన్ని అంతర్జాతీయ, దేశీయ వ్యతిరేక శక్తులు జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నాయన్నారు . దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన శాంతి నిరసనలు, ఆందోళనల ముఖ్య ఉద్దేశం దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. అధికారం కోసం అడ్డదారులు వెతుక్కుంటున్న ప్రతిపక్షానికి , భారత్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలనుకుంటున్న విదేశీ శక్తుల విషయంలో మోడీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తు, దేశాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలందరూ అంతర్జాతీయ , దేశీయ వ్యతిరేక శక్తుల కుయుక్తులను అర్థం చేసుకొని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతిలో మండల వ్యాప్తంగా 24 36 దరఖాస్తులు

**-గ్రామసభల ద్వారా 120 భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు రాగా 95 పరిష్కరించినట్లు**

**-వెల్దుర్తి తాసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,11(తెలంగాణ పత్రిక):



భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంచేపట్టిన భూభారతిలో మండల రైతులు 24 36 దరఖాస్తులు చేసుకున్నట్లు తాసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు భూభారతితోపాటుఇతర గ్రామసభలు ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలిస్తున్నామన్నారు. గ్రామసభల ద్వారా 120 పలు భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు రాగ95పరిష్కరించామన్నారు భూభారతిలో పిఓటి 1214, సాదా బైనమా265, మిస్సింగ్ సర్వే 505, పాసుబుక్ కరెక్షన్ 54, ల్యాండ్ మేచర్ కరెక్షన్12 ఎక్సెంట్ కరెక్షన్ 45, పౌతి కోసం 78, పెండింగ్ వెరిఫికేషన్ 70, అటవీ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ఎడు, భూముల్లో కబ్జాలు ఉండి కొత్త పాస్ బుక్కుల మంజూరు కోసం 123 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికార బృందామంత సంయుక్తంగా కలిసి క్షుణ్ణంగా దరఖాస్తులును పరిశీలించి సమస్యలను పరిశీలిస్తామన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్







**-బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలి**

**-పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి బోథ్ వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ రోడ్డు మంజూరు చేయాలి**

**-నియోజకవర్గంలో ఉన్న జలపాతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 11 :-

బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్లో నిర్వహించిన సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి స్వాగతం పలికి నియోజకవర్గంలో గల కొన్ని సమస్యలు తెలుపుతూ పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి బోథ్ మండల కేంద్రం వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయాలని అదేవిధంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేయాలని మరియు బరంపూర్ నుంచి మోర?ండి వచ్చే రోడ్డు ఘాట్ కటింగ్ త్వరగా చేయించాలని అదేవిధంగా నియోజకవర్గంలో గల ప్రముఖ జలపాతాలు కుంటాల, పొచ్చర, గాయత్రి, కనకాయి ల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బజార్ హత్నూర్ మండలంలోని దేగమ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**-జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11




ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్టియు గంభీరావుపేట మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో ఎస్ టి యు గంభీరావుపేట మండల అధ్యక్షులుగా రాజు, మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్, కోశాధికారిగా రేఖ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం లు నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని విభాగాల్లో ఎంఈఓ, డిప్యూటీ ఇఓ, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే నిధులు విడుదల చేశారని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి, సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇవ్వాల్సిన పి.ఆర్.సి ఇంతవరకు ఇవ్వలేదని, మరో పి.ఆర్.సి గడువు సమీపించేలా ఉందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పి.ఆర్.సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి, అమలు చేయాలని కోరారు.

# నాయకులపై సీనియర్ నాయకుల గుస్సా

**-పట్టించుకోవడం లేదంటూ అసహనం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ లో సీనియర్ నాయకులకు పార్టీ నిర్వహిస్తున్న సమావేశలకు కాని వివిధ కార్యక్రమంలకు కాని తమకు సమాచారం ఇవ్వడం లేదని పార్టీ పరంగా ఏ కార్యక్రమం చేపట్టిన పిలువడం లేదని, సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఆరోపించారు పార్టీ సిద్ధాంతం మేరకు విధి విధానాలను బట్టి పార్టీని నడిపించే నాయకుడు సీనియర్, జూనియర్ అనే బేధం లేకుండా, అందరిని కలుపు కొని పార్టీ పటిష్టతకు కృషి చేసేలా, కార్యకర్తలను ప్రోత్సహించేలా ఉండాలని అంతేకాని వారికి నచ్చిన వాళ్లకు మాత్రమే చెప్పడం మిగిలిన వాళ్లకు సమాచారం ఇవ్వక పక్కకు పెట్టడం వల్ల పార్టీ కార్యకర్తలలో అసహనం కలుగుతుందని, దీనితో నాయకుడు ప్రవర్తించే తీరు వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని తద్వారా పార్టీకి నష్టం కలుగుతుందని తెలిపారు ఇప్పటికైనా అందరితో మమేకమై పార్టీ కార్యక్రమాలు అందరికీ తెలియజేసేలా చూడాలని లేనిచో రానున్న రోజులో పార్టీకి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అక్బర్ ఖాన్, కామారెడ్డి హన్మాండ్లు గౌడ్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి,నిమ్మల తిరుపతి గౌడ్, యెల్లె బాలకృష్ణ, గోపగారి లక్ష్మనారాయణ గౌడ్, మేర్గు నాగభూషణం, భూక్య మోహన్ నాయక్, ఇరిగి పర్శరాములు, ఎర్ర కిషన్ గౌడ్, శివంది దేవేందర్, కోళ్లమద్ది ధర్మయ్య, జోగు సురేష్, అంబటి ఎల్లయ్య,రాజబోయిన నాగయ్య, సయ్యద్ ఉమర్ అలీ, సామలేటి రాజేందర్ శాస్త్రబోయిన బాలయ్య, భార రామచంద్ర0, శాస్త్రబోయిన శ్రీశైలం,చింతల రవీందర్, మిద్దె రాజయ్య, చేపూరి పెద్ద దేవగౌడ్,నీలకంఠం తదితరులు పాల్గొన్నారు

## ఆరోపణలు అవాస్తవం



గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి( యాదాద్రి)

పిఎసిఎస్ ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ లో నిధులు దుర్వినియోగం అయ్యాయని నాపై పాలకవర్గంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని చైర్మన్ లింగాల బిక్ష0 అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారమే బంక్ నిర్మాణం జరుగుతుందని ఏ ఒక్క రూపాయి కూడా వృధాగా ఖర్చు చేయలేదని తమ పాలకవర్గం బాధ్యత చేపట్టినప్పటి నుండి నేటి వరకు రైతులకు సేవలందిస్తూ సహకార సంఘాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేకనేఅ సత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదిక గా సహచర పాలకవర్గ సభ్యులు పదవిపోయిందని జీర్ణించుకోలేకనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పొన్నగాని అంజయ్య, జంపాల కొమురయ్య,సింగారం ఉప్పలయ్య, బండారి శ్రీనివాస్, సాగర్ రెడ్డి,సీఈఓ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం కామారెడ్డిలో అన్నదాత ల ధర్నా

కామారెడ్డి, సెప్టెంబర్ 11,
( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



యూరియా ఎరువు కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున్న సంఘటనలు రోజుకో మండలంలో ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నా సరిపడా యూరియా సరఫరా చేయడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫలమయ్యారు. తాజాగా గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి యూరియా కోసం క్యూ లైన్ లో నిలుచున్న రైతులు సరిపడా యూరియా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల-కామారెడ్డి రోడ్డుపై గంజి గేటుకు ఎదురుగా బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటలకు ప్రత్యేక అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 200 బ్యాగుల యూరియా ఉండగా అంతకు రెట్టింపు మంది రైతులు యూరియా కోసం వచ్చి క్యూ లైన్ లో నిల్చున్నారు. దీంతో ఇక్కడున్న యూరియా ఎవరికి సరిపోదని గ్రహించిన అధికారులు మళ్లీ రేపు కూడా యూరియా లోడ్ వస్తుందని, ఇప్పుడున్న యూరియాతో పాటు రేపు వచ్చే యూరియాకు కూడా కలిపి టోకెన్లు ఇస్తామని రైతులను సర్ది చెప్పి టోకెన్లు ఇచ్చి పంపించి వేశారు. కాగా ఈ విషయమై మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ.. కామారెడ్డి మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు తరలి రావడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రైతులందరికి సరిపడా యూరియా అందజేస్తామన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల

-చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
– శంషాబాద్



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక.

ఈనెల 26వ తేదీన కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రం విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అలమనేటి గోపాల్,ఇలిటం బుచ్చన్న ,ఉపాధ్యక్షులు ఇలిటం ప్రభాకర్, మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శి ఆర్ . జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శులు పి. యాదగిరి, మద్దూరు శ్రీనివాస్, సతీష్ బాబు, ఎం. శ్రీనివాస్, పి. విక్రమ్ కుమార్, విజయ్, సుధీర్ కుమార్, అనిల్ కూమార్, పి . శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– మండల కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి చింతా చంద్రావతి

మంగపేట,సెప్టెంబర్ 11(తెలంగాణ పత్రిక ):



బడుగు బలహీన వర్గాల బిసిలకు 42 శాతం రిజర్వేషన్ గవర్నర్ ఆమోదం తెలిపినందుకు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి చింతా చంద్రావతి గురువారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకి,మంత్రి మండలి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలు ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించి ప్రత్యేక తెలంగాణ ఇచ్చినట్టుగా తెలంగాణ బీసీల గుండెలో చిరస్థాయిలో నిలిచిపోయే పార్టీ కాంగ్రెస్ పార్టీన్నారు. బీసీల రిజర్వేషన్ కల సహకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ద

## 13 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

-రాజీ మార్గమే.రాజ మార్గంద
– రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు
-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

సూర్యాపేట : సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)



రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దు కోవడానికి రాజీమార్గమే రాజమార్గం కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని అనవసర గొడవలకు, పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని జిల్లా వ్యాప్తంగా నమోదైన చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

## గ్రామపంచాయతీ నిధుల మళ్లింపు కోసం అధికారుల ఆరాటం..?



-గ్రామంలో లోపించిన పారిశుధ్యం..
-బురదమయంతో అంతర్గత రోడ్లు,
-పేరుకుపోయిన చెత్తాచెదారం.
-ప్రజా ప్రతినిధి మెప్పుకోసం అధికారుల ఆరాటం..
-అనుమతులు లేకుండా 55 లక్షల రోడ్డు వేశారు..
-నిర్మించిన రోడ్డు కోసం మూడు సార్లు గ్రామసభ..
-పోలీస్ పహారాతో నాలుగో సారి గ్రామసభ..
-ప్రజల ప్రాణాలు పోయిన పర్వాలేదు కానీ.
-రోడ్డు తీర్మానం కోసం మాత్రం గ్రామ సభ నిర్వహించిన అధికారులు..
-ఓటింగ్ ప్రక్రియ చేపట్టిన ఎంపీడీవో శ్రీనివాస్ ..
-గ్రామ సభ తీర్మానంపై 90% ప్రజా వ్యతిరేకత ఓటింగ్ ..



వరంగల్ జిల్లా సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

గ్రామంలో బురదమయంతో అంతర్గత రోడ్లు పేర్కపోయిన చెత్త చెదారం లోపించిన పారిశుధ్యం గ్రామ ప్రజల బాగోగులు వదిలేసి ఉన్నత ప్రజా ప్రతినిధుల కోసం అధికారుల ఆరాటం, వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మల అంగడి రోడ్డు గత నెలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో ప్రారంభించారు, రోడ్డు పన్ను కోసం గ్రామసభ మూడుసార్లు నిర్వహించారు, కానీ కొమ్మల గ్రామ ప్రజలు జిపి నిధుల నుండి ఇచ్చేది లేదంటూ గ్రామ సభ తిరస్కరించారు, మా గ్రామ పంచాయతీ అస్తవ్యస్తంగా ఉంది ట్రాక్టర్ డ్రైవర్ లేక పారిశుధ్య పనులు లోపించియి నల్లాల పైపులైన్లు అక్కడక్కడ రిపేర్ లో ఉన్నాయి డ్రైనేజీలు అస్తవ్యస్తంగా అధ్వానంగా ఉన్నాయి, ప్రజల ప్రాణాలు పోయిన పర్వాలేదు కానీ ప్రజల కోసం



పనిచేయకుండా ప్రజాప్రతినిధి మెప్పు కోసం అరట పడుతున్న అధికారులు అని గ్రామ ప్రజలు మండిపడ్డారు, మెజార్టీగా మూడు సార్లు గ్రామసభ తిరస్కరించిన నాలుగోసారి పోలీస్ బందోబస్తు నడుమ గ్రామసభ నిర్వహించడం, విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు అధికారులను దుయ్యబట్టారు, ఎంపీడీవో శ్రీనివాస్ సమక్షంలో గ్రామ ప్రజలకు రోడ్డు విషయంలో ఓటింగ్ నిర్వహించారు 90% ప్రజలు జిపి లో నుంచి కేటాయించేది లేదని వ్యతిరేకించారు.చేసేది ఏమీ లేక ఎంపీడీవో శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ ,పంచాయతి కార్యదర్శి శెంకర్రావు గ్రామపంచాయతీ నుండి వెళ్లిపోయారు,

## ఉపాధ్యాయ సంఘం నాయకుడు నాగార్జునకు మాతృ వియోగం

-పరామర్శించిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పార్నంది రామయ్య
-గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ లు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున చంద్రు గూడెం వాసి చెవుల సరోజన మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి పూలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేసిన, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పార్నంది రామయ్య, జిల్లా ఉపాధ్యాయ అధ్యక్షుడు దాసరి మహేందర్, సమ్మెట రఘు, బెజ్జం రమేష్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి అక్రెమ్ వీరస్వామి, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలవందల శ్రీనివాస్, గూడూరు టౌన్ కాంగ్రెస్ కార్యదర్శి సూర శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది

-ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తా
-ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన
-చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత

రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 11: తెలంగాణ పత్రిక.




ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా అమృత పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శంషాబాద్ మండలం నుండి ఐదుగురు ఎంపిక అయ్యారు. అందులో నుండి చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేయు అమృత ఎస్ జి టీ టీచరు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అమృత మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థుల తీర్చి దిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సమాజంలో విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చలో ఇల్లెందు కార్యక్రమానికి ఆహ్వానించిన మద్దిశెట్టి

సత్తుపల్లి, సెప్టెంబర్ 11 (తెలంగాణ పత్రిక)

భారతీయ యువ సేవా సంఘ్ (బివైఎస్ఎస్) జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు వేముల ఆశోక్ కుమార్, సుప్రీం కోర్టు న్యాయవాది మరియు బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.బివైఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ఎస్.బి. బాలకృష్ణన్, జాతీయ ప్రధాన కార్యదర్ డా. అడ్. సౌరవ్ దాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి యష్ పవార్, జాతీయ ఉపాధ్యక్షులు రోషన్ గుప్తా, మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్న యూత్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ఈనెల 14వ సెప్టెంబర్ 2025 (ఆదివారం) మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఎస్ఎస్ ఫంక్షన్ హాల్, ఇల్లెందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



తెలంగాణ రాష్ట్రం లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలీ మధుసూదన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ లక్ష్మి వర ప్రసాద్, అమిత్ షా యూత్ బ్రిగేడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. బండి యశ్వంత్, మద్దిశెట్టి సామేలు జాతీయ యువ మోర్చా అధ్యక్షుడు, భారతీయ యువ సేవా సంఘ బివైఎస్ఎస్

## 15న కామారెడ్డి లో జరిగే బీసీల భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి

-రాష్ట్ర మంత్రి సీతక్క

కామారెడ్డి, సెప్టెంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆపులకుప్పగా చేసి ప్రజలను వంచిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క అన్నారు గురువారం కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హలు బిబిపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15న కామారెడ్డి లో జరిగే బీసీల విజయోత్సవ భారీ బహిరంగ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీతక్క కార్యకర్తలు నాయకులను కోరారు ఈ సభలో రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు ఖడ్గే లతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఆమె వివరించారు మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి నిరూపించామని ఆమె అన్నారు కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్నప్పుడు మిగులు బడ్జెట్తో రాష్ట్రాన్ని అప్పగించగా 10 సంవత్సరాల తర్వాత లోటు బడ్జెట్ తో అప్పుల తెలంగాణగా అప్పగించి ప్రజలను మోసం చేశారని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు రాబోయే రోజుల్లో మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం ఇవ్వబోతున్నామన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తమ ప్రభుత్వం పేదల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామన్నారు పెళ్లి కొడుదుడుకులు ఎదురైన అనుకున్నది సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆమె వివరించారు విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆయా మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

-గుడిహత్నూర్ నందు ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు.

-రెండు కేసుల నందు ఏడుగురు నిందితుల అరెస్టు రిమాండ్ తరలింపు.

-ఎలాంటి సందర్భంలోనైనా దాడులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు, సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి న్యాయపరంగా పోరాడాలని సూచన.

-ఇచ్చోడా సిఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 11:-

గుడిహత్నూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సమీనా w/o హైమాద్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదులో, అదే రోజు సాయంత్రం 19.30 గంటలకు తన భర్త మద్యం తాగి ఇంటికి వచ్చి ఇంటి పనుల విషయంలో తగవు పెట్టుకున్నాడని తెలిపారు. ఈ సమయంలో సోను, బలేరావు సునీల్, కేంద్రే రాజేశ్వర్, నాగ్రోజే నామదేవ్, , నిఖిల్, ఆడే మోహన్, కదం సాయి ఏ సాయినాథ్ అనే ఆరుగురు మరియు మరికొందరు ఆమె ఇంటికి వచ్చి, గణేశుడిని అవమానించే విధంగా దూషణలు చేయడంతో పాటు, తమ మతాన్ని కూడా దూషించారని తెలిపారు. అనంతరం వారు ఆమె భర్తను కొట్టి, లాగి బయటకు తీసుకెళ్లి డ్రెయినేజీలో తోసి, బట్టలు చింపివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్తను కాపాడేందుకు తాను మరియు తన కుమారుడు మజీద్ ప్రయత్నించగా, ఆ వ్యక్తులు తన బట్టలు చింపి, కుమారుడిని కూడా కొట్టారని ఫిర్యాదులో తెలిపారు. ఈ ఘటనపై గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి, నిందితులు బలేరావు సునీల్, కేంద్రే రాజేశ్వర్, నాగ్రోజే నామదేవ్, , నిఖిల్, ఆడే మోహన్, కదం సాయి ఏ సాయినాథ్ లను అరెస్ట్ చేసి 14 రోజులు రిమాండ్ విదిస్తూ జైలుకు పంపనైనది .



రెండవ కేసు

అలాగే, అదే రోజు రాత్రి 23.30 గంటలకు గుడిహత్నూర్ గ్రామానికి చెందిన బలేరావు సునీల్ (42 ఏళ్లు, కూలీ, ఎస్సీ మహర్) కూడా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదులో, మొహమ్మద్ హైమాద్ తరచూ మద్యం సేవించి తన భార్యతో గొడవలు పెట్టుకుంటూ, హిందూ దేవుళ్లను అవమానించేలా దూషణలు చేస్తున్నాడని పేర్కొన్నారు. 09.09.2025 సాయంత్రం హైమాద్ గణపతి భగవంతున్ని అవమానించే విధంగా దూషణలు చేయగా, తాను వీడియో తీసి తన పరిచయులకు పంపినట్లు తెలిపారు. తరువాత రాజేంద్ర ప్రసాద్, మోహన్, నిఖిల్ లతో కలిసి హైమాద్ ఇంటికి వెళ్లి ప్రశ్నించగా, హైమాద్ మరియు అతని భార్య సమీనా వారిని దూషించి, దాడి చేశారని ఫిర్యాదులో వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడు (ఎ 1) హైమాద్ ను అరెస్ట్ చేసి 14 రోజులు రిమాండ్ విదిస్తూ జైలుకు పంపనైనది ఎవరైనా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి బద్రతలకు విగతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును. ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటించాలని, ఎవరి మతాన్ని ఎవరు కూడా కించపరచకుండా అవమానించకుండా ఉండాలని, వారి వారి దైవాలను ఎలాంటి దూషణలకు చేయకుండా ఉండాలని, అలాంటివి ప్రజల దృష్టికి వస్తే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని పోలీసులు సరైన సమయంలో స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటారని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 11,

దోపిడీ అసమానతలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు తేది.11-9-2025 రోజున వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ మియాపూర్ డివిజన్ ముజఫర్ అహ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్ లో కామ్రేడ్ వడ్యా తుకారాం నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సభకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి హాజరై మాట్లాడుతూ నాటి నైజాం పాలనలో దేశ్ ముఖులు, జాగీరు దారులు, భూస్వాములు, పటేల్ పట్వారీ లు అంతా కలిసి వెట్టిచాకిరి కి ప్రజలను గురి చేస్తూ, లేవి గల్లా ల పేరుతో ప్రజలను పీడించి, దోపిడీ అసమానతలు పెంచిన నాటి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు ల ఆద్వర్యంలో



బాంచెను కాల్మక్తా, అనే విధానం నుండి గుడిసెలు,గుత్పలు, చివరికి ఆత్మరక్షణ కోసం నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి అన్ని ప్రజా పోరాటాలకు ఆదర్శం గా ఉంది అని ఈ పోరాటం లో మూడు వేల గ్రామాలు విముక్తి కాగా, 4500 మంది అమరత్వం పొందారు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగింది అని ఇది చరిత్ర అని ఈ పోరాటంలో షేక్ బందగి, షోయబుల్లాఖాన్ లాంటి మైనారిటీలు బలి అయ్యారు అని దీన్ని హిందూ ముస్లిం కొట్లాట గా నేడు కొంతమంది మతోన్మాదులు చిత్రీకరణ చేస్తున్నారు అని దీనికి వ్యతిరేకంగా నేడు కమ్యూనిస్టులు ఏకం అయ్యి నేటి తరానికి ఆదర్శంగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, అంగడి పుష్ప, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి శివాని, యం డి సుల్తానా బేగం,పార్టీ సభ్యులు యం డి రజియా బేగం, ఈశ్వరమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

-అధికారులు.. కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలి..

-పనుల్లో నాణ్యత లోపిస్తే అధికారులు..ఏజెన్సీలపై కఠిన చర్యలు.

-ప్రజలకు జవాబుదారీగా పని చేయండి..

-నిరంతర పర్యవేక్షణతో సమగ్ర ఫలితాలు..

-పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

-జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన లక్ష్యం లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు డివిజన్లో పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రధానంగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికలో అభివృద్ధి పనులు, సామాజిక ఫంక్షన్ హాళ్లు, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ.. పలు అభివృద్ధి పనుల్లో వేగం మందగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధిస్తామని సూచించారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేస్తేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియాలంటే నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నిధుల విడుదల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వంతో చర్చించి వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని.. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టకపోతే సంబంధిత ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు అధికారులు సైతం కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలు అందిస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈలు శివకుమార్, ఫైజన్, దివ్య తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు..



# జాతీయ అరణ్య అమరవీరుల దినోత్సవం

-డిప్యూటీ రేంజ్ అధికారి హెచ్. సురేందర్

సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

జాతీయ అరణ్య అమరవీరుల దినోత్సవం సందర్భంగా అరణ్య సంరక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల సేవను గుర్తు చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవి క్షేత్రాధికారి కార్యాలయం పరిధిలోని కాటారం, పెగడపల్లి రేంజ్ అటవీ సిబ్బందితో కలిసి అటవి అరణ్య అమరవీరుల కు రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఎఫ్ ఆర్ఓ కార్యాలయం నుండి చింతకాని ఎక్స్ రోడ్డు వరకు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ అధికారులు సురేందర్, శ్రీనివాస్, లియాక్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అర్చన, చంద్రశేఖర్, లక్ష్మణ్ రావు, హుస్సేన్ ఖాన్, ఫయాజ్, సంతోష్, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వినూత్న బోధనా పద్ధతులకు 'ఇండియన్ స్కూల్ అవార్డ్స్

-శ్రీ అడ్లగట్ట గంగాధరకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు..




కొడిమ్యాల సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక.

అహ్మదాబాద్, గుజరాత్: విద్యా రంగంలో వినూత్న బోధనా పద్ధతులను ఆవిష్కరించి,గణితాన్ని సులభతరం చేయడానికి అద్భుతమైన కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుడు అడ్లగట్ట గంగాధర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన పురస్కారం లభించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ప్రతిష్టాత్మక ఇండియన్ స్కూల్ అవార్డ్స్ ఫంక్షన్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. రోబో స్కూల్ చాంప్స్ ఫ్యూచర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ చైర్మన్, డైరెక్టర్ అక్షయ్ అహుజా అధ్యక్షతన ఈ అవార్డుల కార్యక్రమం ఐటీసీ హోటల్‌లో జరిగింది. గంగాధర్ తన వినూత్న బోధనా విధానాల గురించి ముఖ్యంగా, ఆయన రూపొందించిన అంగులియా అబాకస్ 2.0' విధానం, స్పీడ్ క్యాలిక్యులేషన్స్‌లో ఒక నూతన ఒరవడిని సృష్టించింది. ఈ పద్ధతి ద్వారా వేలాది మంది విద్యార్థులు ఎటువంటి క్యాలిక్యులేటర్ సహాయం లేకుండానే అత్యంత వేగంగా లెక్కలు చేయగలుగుతున్నారు. పది చేతివేళ్లను ఉపయోగించి 1 నుంచి100 వరకు గుణకారం ఎక్కాలను సులభ రీతిలో నేర్చుకునేలా ఆయన బోధిస్తున్నారు. ఆయన బోధనా పద్ధతులు విద్యార్థులలో గణితం పట్ల భయాన్ని పూర్తిగా తొలగించడమే కాకుండా,విద్యార్థుల్లో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు దోహదపడుతున్నాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 10న జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ఇచ్చారు .ఈ పురస్కారం కేవలం ఆయనకు మాత్రమే కాకుండా, తెలంగాణ విద్యా రంగానికి కూడా గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చింది. శ్రీ అడ్లగట్ట గంగాధర్ వంటి ఉపాధ్యాయులు విద్యా బోధనలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు భవిష్యత్తు తరాలకు, భావితరాలకు, గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి. వారి అంకితభావానికి, కృషికి ఈ జాతీయస్థాయి గుర్తింపు ఒక గొప్ప ప్రోత్సాహం. తను ఇట్లాంటి అవార్డులు ఇంకెన్నో అందుకోవాలని, వినూన్న బోధనా పద్ధతులు కనుక్కోవాలని తదితరులు కోరారు.

## రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసిన ఐరేని నర్సయ్య



కామారెడ్డి,సెప్టెంబర్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను సి డి సి మాజీ చైర్మన్ ఐరన్ నరసయ్య కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలైజే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు మంత్రిని అభినందించారు మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి శాలువాతో కప్పి పూల బొకేతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అబ్రమైన స్వామి పవిత్ర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక శాసన మండలిలో ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారం

-హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

పాలకుర్తి,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :






కర్ణాటక శాసన మండలిలో నూతనంగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఆరతి కృష్ణ గురువారం ఉదయం విధాన సౌధలోని బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ వేడుకకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ - పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం రాష్ట్రానికి ఎన్ఆర్ఐల అనుబంధాన్ని మరింత బలపరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.ప్రముఖ జాతీయ, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై ఆరతి కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com